SK1 one NEWS HD

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

RNI APTEL / 2018/76380

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

జాతీయ తెలుగు దినపత్రిక

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

CIRCULATED AT ANDHRAPRADESH / TELANGANA AND NEW DELHI | ఆదివారం 17 డిసెంబర్, 2023 | సంపుటి : 5 / సంచిక : 286 / పేజీలు : 8 / వెల : రూ.2/-


### సీఎం జగన్ 'ముందస్తు' వ్యాఖ్యలతో వైసీపీ నేతల్లో..

# టెన్షన్.. టెన్షన్..!

## సెకండ్ లిస్ట్‌లో ఉండే ఎమ్మెల్యేలు ఎవరు..?

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్ని రకాల వ్యూహాలతో ముందుకెళ్తుంది. వచ్చే ఎన్నికల్లో కుప్పంతో సహా 175 సీట్లు గెలవాలని టార్గెట్‌గా వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి అస్త్రశస్త్రాలతో రంగంలోకి దిగారు. గెలుపు గుర్రాలకు టిక్కెట్‌లు ఖరారు చేసే పనిలో పడ్డారు.

- ▸▸ వచ్చే ఎన్నికల్లో కుప్పంతో సహా 175 సీట్లు గెలవాలి
- ▸▸ గెలుపు గుర్రాలకు టిక్కెట్‌లు ఖరారు చేసే పనిలో పడ్డ వైసీపీ
- ▸▸ ఇప్పటికే 11 నియోజకవర్గాలకు ఇంచార్జిలను మార్పు చేశారు వైసీపీ బాస్
- ▸▸ గతంలో కంటే ఒక 20 రోజులు ముందుగానే ఎన్నికల షెడ్యూల్ ఉండవచ్చు
- ▸▸ సీఎం జగన్ నోట ముందస్తు మాట రావడంతో వైసీపీ అభ్యర్థుల్లో ఆందోళన
- ▸▸ రెండో లిస్ట్‌లో ఎవరెవరి పేర్లు ఉంటాయో.. ఎమ్మెల్యేల్లో టెన్షన్..



ఇప్పటికే నియోజకవర్గాల వారీగా అక్కడి ఎమ్మెల్యేలు, ఇంచార్జిల పనితీరుపై సర్వే నివేదికలు తెప్పించుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్.. వాటి ఆధారంగా తుది నిర్ణయాలు తీసుకుంటున్నారు. స్థానిక పరిస్థితులు, అభ్యర్థులపై ప్రజల్లో ఉన్న అనుకూల, ప్రతికూల అంశాలు, పార్టీ నేతలతో ఉన్న సంబంధాల ఆధారంగా ఇంచార్జిలపై నిర్ణయం తీసుకుంటున్నారు. ఇప్పటికే 11 నియోజకవర్గాలకు ఇంచార్జిలను మార్పు చేశారు వైసీపీ బాస్.. ఒకవైపు ఈ కసరత్తు జరుగుతుండగానే కేబినెట్ సమావేశంలో సీఎం చేసిన వ్యాఖ్యలు మరింత చర్చకు దారితీశాయి. గతంలో కంటే ఒక 20 రోజులు ముందుగానే ఎన్నికల షెడ్యూల్ ఉండవచ్చని సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలు పొలిటికల్ హీట్‌ను పెంచేసాయి. 2019లో మార్చి పదో తేదీన ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఏప్రిల్ 11వ తేదీన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి, లోక్‌సభకు ఎన్నికలు జరిగాయి. సీఎం కామెంట్స్ చూస్తే ఫిబ్రవరి మూడో వారంలో లేదా నెలాఖరులో ఎన్నికల షెడ్యూల్ విడుదల కావచ్చని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. సీఎం జగన్ నోట ముందస్తు మాట రావడంతో వైసీపీ అభ్యర్థుల్లో ఆందోళన మొదలైంది.

**రెండో లిస్ట్‌లో ఎవరెవరి పేర్లు ఉంటాయో.. ఎమ్మెల్యేల్లో టెన్షన్..** ఎన్నికల్లో గెలుపు కోసం అభ్యర్థుల పనితీరు ఆధారంగా సీఎం జగన్ ముందుకెళ్తున్నారు. ఎక్కడైతే సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ఇంచార్జిలపై ప్రజల్లో వ్యతిరేకత ఉందో అలాంటి వారిని మార్చేసి.. వేరే వారికి బాధ్యతలు ఇచ్చేలా జగన్ ముందుకెళ్తున్నారు. ఇప్పటికే మొదటి విడత 11 మందిని మార్పు చేశారు సీఎం.. వీరిలో ముగ్గురు సిట్టింగ్ ఎమ్మెల్యేలకు సీటు ఇవ్వలేదు.. ఆయా అభ్యర్థుల స్థానంలో కొత్తవారికి అవకాశం ఇచ్చారు. మరికొంత మందిని వేరే నియోజకవర్గాలకు పంపించారు. ఇలా సీటు కోల్పోయిన సిట్టింగ్‌లలో మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, గాజువాక ఎమ్మెల్యే నాగిరెడ్డి, సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు ఉన్నారు. ప్రజల్లో ఆయా ఎమ్మెల్యేలపై సరైన అభిప్రాయం లేనందునే సీటు ఇవ్వడం లేదని వైసీపీ అధిష్టానం స్పష్టం చేసింది. ఇక ముగ్గురు మంత్రులను కూడా వేరే నియోజకవర్గాలకు మార్పు చేశారు వైసీపీ అధినేత.. తాజా పరిస్థితులతో మిగిలిన అభ్యర్థుల్లో తీవ్ర ఆందోళన మొదలైంది. కేబినెట్ భేటీ తర్వాత కూడా చాలామంది మంత్రుల్లో ఇదే టెన్షన్ కనిపిస్తుండటం ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. రెండో లిస్ట్‌లో ఎవరి పేర్లు ఉంటాయి. తమకు సీటు వస్తుందా? సర్వేల్లో

..2వ పేజీలో



### తిరుమలను కమ్మేసిన

## పొగమంచు..

### ఘాట్‌రోడ్లలో వాహనదారులకు ఇబ్బందులు

ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం తిరుమలను పొగమంచు కమ్మేసింది. పొగమంచు, వర్షంతో తిరుమలలో ఆహ్లాదకర వాతావరణం నెలకొంది. పొగమంచుతో నిండి.. ప్రకృతి రమణీయంగా కనిపించిన తిరుగిరులను చూసి భక్తులు మైమరిచిపోయారు. అయితే.. దట్టమైన పొగమంచు కారణంగా ఘాట్‌రోడ్లలో వాహనదారులు మాత్రం తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. శ్రీవారిని దర్శించుకుని బయటకు వచ్చే భక్తులు వర్షంలో తడుస్తూ గదులకు చేరుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అటు.. చలి తీవ్రత కూడా బాగా పెరిగింది. అకస్మాత్తుగా తిరుమలలో రద్దీ కూడా పెరగడంతో భక్తులకు ఇబ్బందులు తప్పలేదు. పొగమంచు, వర్షం నేపథ్యంలో సొంత వాహనాల్లో ఘాట్‌రోడ్డులో ప్రయాణించేవారిని అలిపిరి దగ్గర టీటీడీ సిబ్బంది అప్రమత్తం చేసింది. ఘాట్‌రోడ్లలో రహదారి మరమ్మతు పనులు జరుగుతున్న ప్రాంతాల్లో అప్రమత్తంగా వెళ్లాలని సూచించారు. మరోవైపు.. పొగమంచు, వర్షం కారణంగా పాపవినాశనం, శ్రీవారి పాదాల మార్గాలను తాత్కాలికంగా టీటీడీ మూసివేసింది. ఆయా మార్గాల్లో వాహనాల రాకపోకలను నిలిపివేశారు.

## జనసేన ఆ విషయాన్ని ఎక్కడా చెప్పలేదు..

### మేం పొత్తులోనే ఉన్నాం: పురందేశ్వరి



జనసేనతో తమ పొత్తు ఉందని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి స్పష్టం చేశారు. తమతో తెగదెంపులు చేసుకుంటున్నట్లు జనసేన ఎక్కడా చెప్పలేదన్నారు.

### ఉద్దానం కిడ్నీ బాధితులకు ఇంతకన్నా

## ② గుడ్ న్యూస్ మరొకటి లేదు!



### ప్యానెల్ స్పీకర్లు సభకు

## ② ఎప్పుడు అధ్యక్షత వహిస్తారు?

### వారికి ఉండే అర్హతలు ఏంటీ..?



### పొరపాటుగా బందీలపై

# కాల్పులు..

### ఇది అంతులేని విషాదమన్న నెతన్యాహు

- ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీవ్ర విచారం వ్యక్తం
- మన ముగ్గురు బందీల మృతితో నేను కూడా దుఃఖంతో తలవంచుకుంటున్నాను
- ఈ క్లిష్ట సమయంలో మృతుల కుటుంబాల గురించే నా ఆలోచనంతా...
- మూడో వ్యక్తి పేరును కుటుంబసభ్యుల విజ్ఞప్తి మేరకు గోప్యంగా ఉంచింది
- ఇందుకు దోహదం చేసిన పరిస్థితులపై ఇజ్రాయెల్ విచారణ జరుపుతుంది

హమాస్ ఉగ్రదాడితో గాజాలో ఇజ్రాయెల్ చేస్తోన్న భీకర దాడుల్లో ముగ్గురు బందీలు మృతి చెందారు. దీనిపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు స్పందించారు.



హమాస్ అంతమే లక్ష్యంగా గాజాలో జరుపుతోన్న దాడుల్లో శత్రువులుగా పొరపాటుపడి ఇజ్రాయెల్ సైన్యం ముగ్గురు బందీలను కాల్చి చంపింది. ఈ విషయాన్ని ఐడీఎఫ్ స్వయంగా వెల్లడించింది. దీనిపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అంతులేని విషాదమని వ్యాఖ్యానించారు. 'మన ముగ్గురు బందీల మృతితో నేను కూడా దుఃఖంతో తలవంచుకుంటున్నాను. ఇది అంతులేని విషాదం. ఈ వార్త తెలిసిన తర్వాత ఇజ్రాయెల్ ప్రజలంతా దుఃఖంలో మునిగిపోయారు. ఈ క్లిష్ట సమయంలో మృతుల కుటుంబాల గురించే నా ఆలోచనంతా. తమ ప్రాణాలను పణంగా పెట్టి, బందీలను విడిపించేందుకు పోరాడుతోన్న మన సైనికులు మనోబలంతో

..2వ పేజీలో

### కేసీఆర్‌కు పదవులిచ్చిందే...

# కాంగ్రెస్ పార్టీ!

### అసెంబ్లీలో సభ్యుల సంఖ్య ముఖ్యం కాదు..ప్రజాస్వామ్య స్ఫూర్తి ఉండాలి
### గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై అసెంబ్లీలో వాడీవే'ఢీ'గా చర్చ

తెలంగాణ శాసనసభ సమావేశాలు తిరిగి ప్రారంభమయ్యాయి. శుక్రవారం ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ తమిళిసై ప్రసంగించారు. ఈ నేపథ్యంలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై అసెంబ్లీలో వాడీవే'ఢీ'గా చర్చ జరిగింది.

- ▸▸ తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిన చరిత్ర భారాసదే: భట్టి
- ▸▸ గవర్నర్ ప్రసంగమంతా తప్పుల తడకగా, సత్యదూరంగా ఉంది
- ▸▸ నిర్మాణాత్మక సూచనలు ఇస్తే తీసుకుంటాం..
- ▸▸ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన చరిత్ర భారాసదే...
- ▸▸ ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా కట్టిన వ్యవస్థలు, సంస్థలు ధ్వంసం
- ▸▸ తెలంగాణను రూ.5లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా మార్చారు
- ▸▸ 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనను ఏమనాలి?
- ▸▸ కొత్త ప్రభుత్వానికి 3 నెలల సమయం ఇద్దాం..
- ▸▸ భారాస అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా..
- ▸▸ గత కాంగ్రెస్ పాలనలో ఆత్మహత్యలు, ఆకలి కేకలు ఉన్నాయి
- ▸▸ పదవుల కోసం పెదాలు మూసిన చరిత్ర కాంగ్రెస్‌ది
- ▸▸ మేం చెప్పే ప్రయత్నం చేసినా వారు తెలుసుకోరు: సీఎం
- ▸▸ కొంతమంది ఎన్‌ఆర్‌ఐలకు ప్రజాస్వామిక స్ఫూర్తి అంటే అర్థం తెలియట్లేదు
- ▸▸ కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాపై పోరాడింది కాంగ్రెస్ నేతలే..
- ▸▸ కేసీఆర్‌కు వివిధ పదవులు ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ..
- ▸▸ అప్పుడు పోతిరెడ్డి ప్రాజెక్టును ఆపాలని మేం కోరాం..
- ▸▸ అప్పట్లో మంత్రులుగా ఉన్న కాంగ్రెస్ నేతలు ఎవరూ మాట్లాడలేదు
- ▸▸ ఒక్క పీజేఆర్ తప్ప ఎవరూ పోతిరెడ్డిపాడుపై మాట్లాడలేదు
- ▸▸ సోనియా గాంధీని బలిదేవత అన్నది ఎవరో అందరికీ తెలుసు..
- ▸▸ మేనిఫెస్టోలోని హామీలను కాంగ్రెస్ అమలు చేయాలి



**హైదరాబాద్:** అసెంబ్లీలో సభ్యుల సంఖ్య ముఖ్యం కాదని, ప్రజాస్వామ్య స్ఫూర్తి ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. కేసీఆర్‌కు పదవులిచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని చెప్పారు. ఈ మేరకు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై అసెంబ్లీలో వాడీవే'ఢీ'గా చర్చ జరిగింది. శనివారం శాసనసభ సమావేశాలు ప్రారంభం కాగానే.. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ పేరును సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రకటించారు. అనంతరం గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానాన్ని శాసనసభలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ప్రతిపాదించగా.. చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి బలపరిచారు.

**తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిన చరిత్ర భారాసదే: భట్టి**

ఆ తర్వాత భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, సిరిసిల్ల ఎమ్మెల్యే

..2వ పేజీలో

సీమకిరణం SEEMAKIRANAM TELUGU DAILY జాతీయ తెలుగు దినపత్రిక
ఆదివారం 17 డిసెంబర్, 2023

# కేసీఆర్‌కు పదవులిచ్చిందే కాంగ్రెస్ పార్టీ

**(మొదటిపేజి తరువాయి)** కేటీఆర్ మాట్లాడుతూ.. గవర్నర్ ప్రసంగమంతా తప్పుల తడకగా, సత్యదూరంగా ఉందని ఆరోపించారు. ఆయన మాట్లాడుతుండగా.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ అడ్డు తగిలారు. 2014కు ముందు అన్యాయం జరిగిందనే తెలంగాణ కోసం కొట్లాడినట్లు చెప్పారు. ప్రసంగం మొదలు పెట్టడమే కేటీఆర్ దాడి చేస్తున్నట్లు మాట్లాడడం సరికాదన్నారు. నిర్మాణాత్మక సూచనలు ఇస్తే తీసుకుంటామని తెలిపారు. "రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన చరిత్ర భారాసదే. ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా కట్టిన వ్యవస్థలు, సంస్థలను ధ్వంసం చేశారు. తెలంగాణను రూ.5లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా మార్చారు" అని భట్టి అన్నారు.

**50 ఏళ్ల కాంగ్రెస్ పాలనను ఏమనాలి?...** దీంతో తెలంగాణ రాకముందు బీడువారిన భూములు ఉండేవని, 10 ఏళ్ల భారాస పాలనను విధ్వంసం అంటే.. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనను ఏమనాలి?అని కేటీఆర్ ప్రశ్నించారు. కొత్త ప్రభుత్వానికి 3 నెలల సమయం ఇద్దామని కేసీఆర్ చెప్పారన్నారు. భారాస అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా.. ప్రజల పక్షమేనన్నారు. గత కాంగ్రెస్ పాలనలో ఆత్మహత్యలు, ఆకలి కేకలు ఉన్నాయని.. పదవుల కోసం పెదాలు మూసిన చరిత్ర కాంగ్రెస్‌ది అని చెప్పారు.

**మేం చెప్పే ప్రయత్నం చేసినా వారు తెలుసుకోరు: సీఎం** కేటీఆర్ వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు.



"కొంతమంది ఎన్‌ఆర్‌ఐలకు ప్రజాస్వామిక స్ఫూర్తి అంటే అర్థం తెలియట్లేదు. మనం ప్రయత్నం చేసినా కూడా వారు తెలుసుకోరు. సభ్యుల సంఖ్య ముఖ్యం కాదు.. ప్రజాస్వామ్య స్ఫూర్తి ఉండాలి. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాపై పోరాడింది కాంగ్రెస్ నేతలే. కేసీఆర్‌కు వివిధ పదవులు ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ" అని చెప్పారు.

**అప్పుడు ఒక్క పీజేఆర్ తప్ప ఎవరూ మాట్లాడలేదు..** సీఎం రేవంత్ సభను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నారని హరీశ్ రావు కలగజేసుకున్నారు. "అప్పుడు పోతిరెడ్డి ప్రాజెక్టును ఆపాలని మేం కోరాం. ఆరు కారణాలతో మేం ఆ రోజు రాజీనామా చేశాం. అప్పట్లో మంత్రులుగా ఉన్న కాంగ్రెస్ నేతలు ఎవరూ మాట్లాడలేదు. ఒక్క పీజేఆర్ తప్ప ఎవరూ పోతిరెడ్డిపాడుపై మాట్లాడలేదు. మేం గెలిచి.. కాంగ్రెస్ పార్టీకి భిక్ష పెట్టాం. మేం పొత్తు పెట్టుకోవడం వల్లే నాడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది" అని తెలిపారు. ఆపై కేటీఆర్ మాట్లాడుతూ.. "తెలంగాణ ప్రజలు ఎన్నుకున్న వ్యక్తి కాకుండా దిల్లీ నామినేట్ చేసిన వ్యక్తి సీఎం అయ్యారు. పదేళ్లలో మహబూబ్‌నగర్‌లో వలసలు ఆగిపోయాయి. ఎన్‌ఆర్‌ఐలకు టికెట్లు అమ్ముకున్నది ఎవరో చెప్పాలి?. సోనియా గాంధీని బలిదేవత అన్నది ఎవరో అందరికీ తెలుసు. మేనిఫెస్టోలోని హామీలను కాంగ్రెస్ అమలు చేయాలి. కోటిన్నర మంది మహిళల ఖాతాలో రూ.2,500 వేస్తామన్నారు. డబ్బులు ఎప్పుడు ఇస్తారా? అని మహిళలు ఎదురుచూస్తున్నారు. మేనిఫెస్టోలోని హామీలు అమలు చేస్తే స్వాగతిస్తాం" అని అన్నారు.

### సీఎం జగన్ 'ముందస్తు' వ్యాఖ్యలతో వైసీపీ నేతల్లో

# టెన్షన్.. టెన్షన్..

**(మొదటిపేజి తరువాయి)** ఏముంది? ఏ జిల్లాలో ఎలాంటి మార్పు ఉంటుంది..? అనే ఆందోళనలో పడిపోయారు వైసీపీ ఎమ్మెల్యేలు.. మొదటి విడతలో ఉమ్మడి గుంటూరుపై ప్రత్యేక దృష్టి పెట్టిన సీఎం జగన్.. సెకండ్ లిస్ట్ కోసం సీటు లేని అభ్యర్థులకు ఇప్పటికే సమాచారం ఇస్తున్నారని తెలిసింది. సెకండ్ లిస్ట్‌లో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలతో పాటు ఉత్తరాంధ్రపై కసరత్తు జరుగుతున్నట్లు తెలిసింది. సీఎం ముందస్తు ఎన్నికల ప్రకటన తర్వాత ఏ క్షణమైనా రెండో జాబితా విడుదల అయ్యే ఛాన్స్ ఉందని ఎమ్మెల్యేలు అంచనా వేస్తున్నారు.

**రెండు, మూడు రోజుల్లో మరో జాబితా విడుదలకు కసరత్తు..** ఈ నెలాఖరు నాటికి అన్ని స్థానాలపై క్లారిటీ ఇచ్చేలా వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి పూర్తి స్థాయిలో దృష్టి పెట్టినట్లు పార్టీ వర్గాల సమాచారం.. జనవరి నుంచి ప్రజాక్షేత్రంలోనే అభ్యర్థులు ఉండేలా ముందుకు వెళ్తున్నారు. అందుకే రెండు రోజుల్లో మరో జాబితా ద్వారా అభ్యర్థుల ప్రకటన వెలువడే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే సీఎం ఆఫీస్ నుంచి సీటు విషయంలో ఫోన్లు అందుకున్న నేతలు తాడేపల్లిలో పార్టీ పెద్దలను కలిసేందుకు ప్రదక్షిణలు చేస్తున్నారు. అయినా ఒకసారి ప్రకటన చేస్తే మళ్లీ ఎలాంటి మార్పులు ఉండవని తెలుస్తుంది. మొత్తంగా ఒకవైపు అభ్యర్థుల ప్రకటన, మరోవైపు సీఎం ముందస్తు వ్యాఖ్యలతో వైసీపీలో ఎన్నికల కోలాహలం నెలకొంది.. అయితే, ఎవరి సీటు ఉంటుంది.. ఎవరి సీటు ఊడుతుంది..? అనేదానికి క్లారిటీ రావాలంటే.. మరికొన్ని రోజులు ఆగాల్సిందే..

# పొరపాటుగా బందీలపై కాల్పులు..

**(మొదటిపేజి తరువాయి)** ముందుగా సాగాలని కోరుకుంటున్నాను. ఇలాంటి పరిస్థితుల్లో బందీలను సురక్షితంగా తీసుకువచ్చేందుకు గాయాలు కనిపించకుండా, పాఠాలు నేర్చుకుంటూ ముందుకు సాగుతున్నాం ' అని నెతన్యాహు సోషల్ మీడియా వేదికగా పోస్టు



పెట్టారు. మృతి చెందిన వారిలో ఒకరు ఇజ్రాయెల్‌లోని కెఫార్ అజా ప్రాంతానికి చెందిన యోటమ్ హైమ్ కాగా, మరొకరు కిబుట్జ్ నిర్ అమ్ ప్రాంతానికి చెందినవారిగా సైన్యం గుర్తించింది. మూడో వ్యక్తి పేరును కుటుంబసభ్యుల విజ్ఞప్తి మేరకు గోప్యంగా ఉంచింది. హమాస్ జరిపిన నరమేధానికి ప్రతిగా ఇజ్రాయెల్ చేస్తోన్న దాడుల్లో గాజాలో ఇప్పటివరకు 18 వేల మందికి పైగా మృతి చెందారు. దాంతో గాజాలో యుద్ధాన్ని ఆపాలని అంతర్జాతీయ సంస్థలు, కనీసం మానవతా సాయం కొనసాగించేందుకు వీలుగా యుద్ధ తీవ్రతను తగ్గించాలని అమెరికా సహా పలు దేశాలు ఇజ్రాయెల్‌ను కోరుతున్నాయి. ఈ క్రమంలో బందీల మృతి ఘటన చోటుచేసుకుంది. ప్రస్తుత ఘటనపై అమెరికా అధ్యక్షుడు బైడెన్ తన భద్రతా సిబ్బందితో సమావేశం నిర్వహించారు. 'ఇది తీవ్ర ఆందోళనకర విషాదం' అని శ్వేతసౌధ జాతీయ భద్రతా మండలి ప్రతినిధి జాన్ కిర్బీ విచారం వ్యక్తం చేశారు. ఇందుకు దోహదం చేసిన పరిస్థితులపై ఇజ్రాయెల్ విచారణ జరుపుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు.

### ఉద్దానం కిడ్నీ బాధితులకు ఇంతకన్నా

# గుడ్ న్యూస్ మరొకటి లేదు!

ఉద్దానం కిడ్నీ బాధితులకు గుడ్ న్యూస్. దశాబ్దాలుగా కిడ్నీవ్యాధులతో పోరాడుతున్న బాధితులకు సురక్షితమైన తాగునీటిని అందించడమే కాకుండా అత్యున్నత ప్రమాణాలతో



200 పడకల సూపర్ స్పెషాలిటీ కిడ్నీ ఆసుపత్రి, రీసెర్చ్ సెంటర్‌ను శ్రీకాకుళం జిల్లా పలాసలో ఏర్పాటు చేసింది ఏపీ ప్రభుత్వం. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా డాక్టర్ వైఎస్సార్ కిడ్నీ రీసెర్చ్ హాస్పటల్ ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంది. శ్రీకాకుళం జిల్లా ఉద్దానం.. కిడ్నీ బాధితులకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. నాలుగు దశాబ్దాలుగా పీల్చిపిప్పి చేస్తున్న కిడ్నీ సమస్య సృష్టిస్తున్న కల్లోలం అంతాఇంతా కాదు. ఏళ్ల తరబడి నుంచి చాపకింద నీరులా ఈ ప్రాంతాన్ని కబళిస్తోంది. ఇక్కడున్న జనాభాలో 21 శాతానికి పైగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థంచేసుకోవచ్చు. ఇప్పటికే 15 వేల మంది చనిపోయినట్లు అంచనా. జిల్లాలో 112 గ్రామాలు కిడ్నీ బారినపడి విలవిల్లాడుతున్నాయి. ప్రస్తుతం సీఎం జగన్ ప్రారంభించే సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో కిడ్నీ వ్యాధులకు సంబంధించిన అన్ని రకాల చికిత్సలను అందించడంతో పాటు, వ్యాధి మూలాలను కనుగొనేందుకు పరిశోధనలు చేయడానికి వీలుగా అత్యంత అధునాతన పరికరాలను ప్రభుత్వం సమకూర్చింది. ఈ ఆసుపత్రి నిర్మాణం, కిడ్నీ వ్యాధుల పరిశోధన కోసం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్, జార్జ్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ హెల్త్, టెక్నాలజీ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లతో 2019లో రాష్ట్ర ప్రభుత్వం అవగాహనా ఒప్పందం చేసుకుంది. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి రాక ముందు చేసిన పాదయాత్రలో ఉద్దానం బాధితుల కష్టాలను ఎంతో దగ్గరగా చూశారు. సరైన వైద్యం అందక, చికిత్సల కోసం సుదూర ప్రాంతా లకు ప్రయాణం చేయలేక, ఆర్థిక స్తోమత సరిపోక ఉద్దానం వాసులు పడే నరకయాతనను చూసి చలించిపోయారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కిడ్నీ వ్యాధిగ్రస్తుల సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేస్తానని మాట ఇచ్చారు. మాట ఇచ్చిన ప్రకారమే అధికారం చేపట్టిన మూడు నెలల్లోపే సెప్టెంబర్ 6, 2019న ఉద్దానంలో సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ మరియు రీసెర్చ్ సెంటర్ కు పునాదివేసారు సీఎం జగన్. అయితే వరుసగా రెండేళ్లు కరోనా సంక్షోభం కారణంగా నిర్మాణ పనులు కొద్దిగా ఆలస్యం అయినా, పూర్తిస్థాయిలో పనులను ఫిబ్రవరి 18, 2020న ప్రారంభించి రెండేళ్లలోపే నిర్మాణాన్ని పూర్తి చేసింది రాష్ట్ర ప్రభుత్వం. డా.వైఎస్సార్ కిడ్నీ రీసెర్చ్ హాస్పటల్‌ను రూ.85 కోట్ల అంచనా వ్యయంతో, సుమారు 3.8 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో, నాలుగు అంతస్తుల్లో, 200 పడకల సామర్థ్యంతో నిర్మించారు. ఇందులో 98 సాధారణ పడకలు, 102 ICU, పే రూమ్స్ పడకలు ఉంటాయి.

# తిరుమలను కమ్మేసిన పొగమంచు..

**ఘాట్‌రోడ్లలో వాహనదారులకు ఇబ్బందులు**

ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం తిరుమలను పొగమంచు కమ్మేసింది. పొగమంచు, వర్షంతో తిరుమలలో ఆహ్లాదకర వాతావరణం నెలకొంది. పొగమంచుతో నిండి.. ప్రకృతి రమణీయంగా కనిపించిన తిరుగిరులను చూసి భక్తులు మైమరిచిపోయారు. అయితే.. దట్టమైన పొగమంచు కారణంగా ఘాట్‌రోడ్లలో వాహనదారులు మాత్రం తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. శ్రీవారిని దర్శించుకుని బయటకు వచ్చే భక్తులు వర్షంలో తడుస్తూ గదులకు చేరుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అటు.. చలి తీవ్రత కూడా బాగా పెరిగింది. అకస్మాత్తుగా తిరుమలలో రద్దీ కూడా పెరగడంతో భక్తులకు ఇబ్బందులు తప్ప లేదు. పొగమంచు, వర్షం నేపథ్యంలో సొంత వాహనాల్లో ఘాట్‌రోడ్డులో ప్రయాణించేవారిని అలిపిరి దగ్గర టీటీడీ సిబ్బంది అప్రమత్తం చేసింది. ఘాట్‌రోడ్లలో రహదారి మరమ్మతు పనులు జరుగుతున్న ప్రాంతాల్లో అప్రమత్తంగా వెళ్లాలని సూచించారు. మరోవైపు.. పొగమంచు, వర్షం కారణంగా పాపవినాశనం, శ్రీవారి పాదాల మార్గాలను తాత్కాలికంగా టీటీడీ మూసివేసింది. ఆయా మార్గాల్లో వాహనాల రాకపోకలను నిలిపివేశారు.

### ప్యానెల్ స్పీకర్లు సభకు ఎప్పుడు అధ్యక్షత వహిస్తారు?

# వారికి ఉండే అర్హతలు ఏంటీ..?

**ప్యానెల్ స్పీకర్ల గురించి రాజ్యాంగంలో ఎక్కడా పొందు పరచలేదు. అయితే అసెంబ్లీ స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌లు సభలో లేనప్పుడు సభకు అధ్యక్షత వహించేలా నియమించే తాత్కాలిక స్పీకర్లనే ప్యానెల్ స్పీకర్లు అంటారు. సమావేశాలు ప్రారంభమైన తొలి రోజునే ప్యానెల్ స్పీకర్లను అసెంబ్లీ స్పీకర్ నియమిస్తారు.**

తెలంగాణ అసెంబ్లీలో నూతన శాసనసభ కొలువదీరనుంది. కొత్తగా అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్యానెల్ స్పీకర్లను ప్రకటించారు. ప్యానెల్ స్పీకర్లుగా రేవూరి ప్రకాష్ రెడ్డి, బాలూ నాయక్, కౌసర్ మొహియుద్దీన్, కూనంనేనీ సాంబశివరావులకు ఛాన్స్ దక్కింది. శాసనసభకు సాధారణంగా స్పీకర్, డిప్యూటీ స్పీకర్ అధ్యక్షత వహిస్తారు. అయితే వీరిద్దరూ సభలో లేనప్పుడు సభను నడిపించేందుకు నియమించే తాత్కాలికంగా స్పీకర్లనే ప్యానెల్ స్పీకర్లు అంటారు. శాసనసభకు వారిని ఏ అర్హత ఆధారంగా నియమిస్తారు? అనేది చూద్దాం. ప్యానెల్ స్పీకర్ల గురించి రాజ్యాంగంలో ఎక్కడా పొందుపరచలేదు. అయితే అసెంబ్లీ స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌లు సభలో లేనప్పుడు సభకు అధ్యక్షత వహించేలా నియమించే తాత్కాలిక స్పీకర్లనే ప్యానెల్ స్పీకర్లు అంటారు. సమావేశాలు ప్రారంభమైన తొలి రోజునే ప్యానెల్ స్పీకర్లను అసెంబ్లీ స్పీకర్ నియమిస్తారు. సీనియర్ సభ్యులను శాసనసభ స్పీకర్, డిప్యూటీ స్పీకర్లుగా ఎమ్మెల్యేలు ఎన్నుకుంటారు. ఆ మాదిరిగానే ప్యానెల్ స్పీకర్ల నియామకం ఉంటుంది. సీనియర్ సభ్యులైన ఒకరు నుంచి నలుగురిని ప్యానెల్ స్పీకర్లుగా నియామకం చేయడం స్పీకర్ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. స్పీకర్, డిప్యూటీ స్పీకర్ సభలో లేనప్పుడు సభకు ప్యానెల్ స్పీకర్లు శాసన సభకు అధ్యక్షత వహిస్తారు. తెలంగాణలో అసెంబ్లీలో ప్యానెల్ స్పీకర్లుగా సీనియర్ సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, బాలూ నాయక్, కౌసర్ మొహియుద్దీన్, కూనంనేనీ సాంబ శివరావులను నియమించారు.



### మత్స్య సంపద పెంచేందుకు.. ప్రకాశం బ్యారేజ్ రిజర్వాయర్‌లో

# 10 లక్షల చేప పిల్లల విడుదల

**చేప పిల్లలను రిజర్వాయర్లో విడుదల చేయటం ద్వారా సహజంగా ఉత్పత్తి అయ్యే మత్స్య సంపదకు తోడు విడుదల చేసిన చేపలు కూడా పెరిగి రిజర్వాయర్లోనూ, నదుల్లోనూ మత్స సంపద వృద్ధి అవుతుంది. తద్వారా మత్స్యకారులు దీని ద్వారా లాభం పొందనున్నారు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా ఎన్టీఆర్ జిల్లాకి 25.5 లక్షల చేప పిల్లలను కేంద్రం మంజూరు చేసింది. లబ్ధిదారుని వాటా కింద ప్రభుత్వం తణుకు, నరసాపురం, మోటూరు, పెనమలూరు లో ఉత్పత్తి చేసిన 15.30 లక్షల చేప పిల్లలను విడుదల చేస్తున్నారు.**

మత్స్యకారుల జీవనోపాధి మెరుగుపరిచేందుకు ఏపీ సర్కార్ చర్యలు చేపట్టింది.. ఇందులో భాగంగా భవానిపురం ప్రకాశం బ్యారేజ్ రిజర్వాయర్లో చేప పిల్లలను విడుదల



చేశారు అధికారులు. మత్స్యకారుల జీవనోపాధి మెరుగుపరిచేందుకు రిజర్వాయర్లో మత్స్యసంపద ఉత్పత్తి , ఉత్పాదకత పెంచటానికి ప్రకాశం బ్యారేజ్ రిజర్వాయర్ లో 10 లక్షల చేప పిల్లలు విడుదల చేశారు. ఇవే కాకుండా ఈ నెల 18న సూరయ్యపాలెంలో 5.7 లక్షల చేప పిల్లలను, ఇబ్రహీంపట్నంలో 9.8 లక్షల చేప పిల్లలను అధికారులు విడుదల చెయ్యనున్నారు. ఇలా చేప పిల్లలను రిజర్వాయర్లో విడుదల చేయటం ద్వారా సహజంగా ఉత్పత్తి అయ్యే మత్స్య సంపదకు తోడు విడుదల చేసిన చేపలు కూడా పెరిగి రిజర్వాయర్లోనూ, నదుల్లోనూ మత్స సంపద వృద్ధి అవుతుంది. తద్వారా మత్స్యకారులు దీని ద్వారా లాభం పొందనున్నారు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా ఎన్టీఆర్ జిల్లాకి 25.5 లక్షల చేప పిల్లలను కేంద్రం మంజూరు చేసింది. లబ్ధిదారుని వాటా కింద ప్రభుత్వం తణుకు, నరసాపురం, మోటూరు, పెనమలూరు లో ఉత్పత్తి చేసిన 15.30 లక్షల చేప పిల్లలను అలాగే ప్రైవేట్ సీడ్ ఫామ్ నుండి 10.20 లక్షల చేప పిల్లలను కొనుగోలు చేసి రిజర్వాయర్ లో విడుదల చేస్తున్నారు. ఈ పథకంలో భాగంగా ప్రకాశం బ్యారేజ్ లో ఉన్న తొమ్మిది మత్స్య సహకార సంఘాలకు చెందిన కుటుంబాలతో పాటు 860 లైసెన్స్ దారులు లబ్ధి పొందనున్నారు.

# జనసేన ఆ విషయాన్ని ఎక్కడా చెప్పలేదు..

**మేం పొత్తులోనే ఉన్నాం: పురందేశ్వరి**

**జనసేనతో తమ పొత్తు ఉందని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి స్పష్టం చేశారు. తమతో తెగదెంపులు చేసుకుంటున్నట్లు జనసేన ఎక్కడా చెప్పలేదన్నారు.**

**ఏలూరు:** జనసేనతో తమ పొత్తు ఉందని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి స్పష్టం చేశారు. తమతో తెగదెంపులు చేసుకుంటున్నట్లు జనసేన ఎక్కడా చెప్పలేదన్నారు. పొత్తులు భాజపా కేంద్ర నాయకత్వమే నిర్ణయిస్తుందని తెలిపారు. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో ఆమె పర్యటించారు. అనంతరం దండమూడిలో జిల్లా కార్యకర్త సమావేశంలో పాల్గొని మాట్లాడారు. "రాజధాని అమరావతికి కేంద్రం నిధులు ఇచ్చింది. పార్లమెంటు సాక్షిగా అమరావతే ఏపీ రాజధాని అని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కేంద్ర ప్రాజెక్టుల నిర్మాణం వేగంగా సాగుతోంది. త్వరలో పోలవరం ప్రాజెక్టున సందర్శిస్తాను. పోలవరం నిర్మాణానికి ప్రతి పైసా కేంద్రమే భరిస్తోంది. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండేలా పార్టీని సన్నద్ధం చేస్తున్నాం. దొంగ ఓట్లపై మేము కూడా పోరాడుతున్నాం. నకిలీ ఐడీలు సృష్టించి ఓట్లు నమోదు చేస్తున్నారు. ఎన్నికల కమిషన్ దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకువెళ్లాం. ఏలూరు జిల్లాకే పీఎం ఆవాస యోజన కింద లక్ష ఇళ్లు కేటాయించాం. వైకాపా ప్రభుత్వం ఎన్ని ఇళ్లు నిర్మించిందో శ్వేతపత్రం ఇవ్వాలి. రాష్ట్రంలో విధ్వంసక పాలన చూస్తున్నాం. ఆడుదాం ఆంధ్రా కాదు.. వైకాపా నేతలు ఆంధ్రతో ఆడుకుంటున్నారు. ప్రతి పైసా తమ జేబుల్లోకి వెళ్లాలనేది వైకాపా ఆలోచన. రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు రాని పరిస్థితి.. అడిగితే కేసులు, వేధింపులు. తుపాను కారణంగా పొగాకు పంటలు బాగా దెబ్బతిన్నాయి. స్వయం ఉపాధి రుణాలను సైతం దారి మళ్లించారు. రాష్ట్రంలో బీసీ డిక్లరేషన్‌కు చట్టబద్ధత లేదు. రాష్ట్రానికి ఏ విధంగానూ న్యాయం చేయని వైకాపా ఏపీకి అవసరమా?" అని పురందేశ్వరి ప్రశ్నించారు.

# కర్నూలు జైలు దగ్గర గుండెలు పిండేసిన ఘటన..

**తల్లి కోసం కన్నీరుమున్నీరుగా విలపించిన బిడ్డ!**

అమ్మ ఏమి చేసిందో ఆ చిన్నారికి తెలియదు.. బిడ్డను ఓదార్చేందుకు ఆ తల్లికి దారి లేదు. తల్లీబిడ్డల బంధాన్ని జైలు గోడలు దూరం చేశాయి. తల్లి దూరమైందన్న ఆవేదన ఆ ఏడేళ్ల చిన్నారి నుంచి కన్నీటి రూపంలో ఉబికి వస్తోంది. అమ్మను చూడాలని, అమ్మతో మాట్లాడాలని వెక్కి వెక్కి ఏడుస్తున్న ఆ చిన్నారిని చూసిన వాళ్లందరి కళ్లలో నీళ్లు తిరిగాయి. జైలు గోడకు అటుగా ఉన్న తల్లి కోసం, ఆ జైలు ముందే అమ్మా.



అమ్మా.. అంటూ తడారిన గొంతుతో పిలుస్తున్న ఆ చిన్నారి పిలుపు మాత్రం ప్రశ్నార్థకంగా మిగిలిపోయింది. శుక్రవారం కర్నూలు రూరల్ తహసీల్దారు కార్యాలయం ప్రాంగణంలోని మహిళా సబ్ జైలు ఎదుట కనిపించిన దృశ్యమిది. కర్నూలు పాతనగరానికి చెందిన ఓ మహిళ చోరీ కేసులో పట్టుబడగా పోలీసులు రిమాండ్ కు తరలించారు. ఆమెను మహిళా సబ్ జైలులో ఉంచారు. కానీ తల్లి ఎలాంటి తప్పు చేసిందో ఆ చిన్నారికి తెలియదు. ఆమె చేసిన నేరం గురించి ఆలోచించే వయస్సు కూడా ఆ బాలికకు లేదు. కేవలం అమ్మ దూరమైందన్న ఆవేదన ఆ చిన్నారిని జైలు వరకు వచ్చేలా చేసింది. తల్లిని చూడాలన్న ఆరాటం జైలు తలుపు తడుతూ ఆవేదనతో అక్కడే ఉండిపోయేలా చేసింది. స్థానికులు కొంత మంది జైలు అధికారులను విజ్ఞప్తి చేయగా జైలు అధికారులు ఆ తల్లిని మరోసారి బయటకు పిలిపించి కూతురికి చూపించారు. ఆ తర్వాత కూతురును కూడా లోపలికి తీసుకెళ్లింది. అనంతరం జైలు అధికారులు ఆ బిడ్డను వారి బంధువుల ద్వారా ఇంటికి పంపించి వేశారు.

# ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో కొత్త జోష్..

**పక్కా ప్లాన్‌తో జనంలోకి వెళ్లేందుకు సన్నాహాలు**

ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ ఆకులు చిగురిస్తూ ఉన్నాయి. గతంలో ఉమ్మడి రాష్ట్రం విభజన తర్వాత కనుమరుగైపోయిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడిప్పుడే కోలుకుంటుంది. ఇటు కర్ణాటక, అటు తెలంగాణలో విజయం సాధించిన తర్వాత ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో జోష్ పెరిగింది. రానున్న ఎన్నికల్లో అధికార విపక్ష పార్టీలతో పోటీకి సై అంటూ భవిష్యత్ కార్యచరణపై ఫోకస్ పెట్టారు నేతలు. విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో వరుసగా మూడు రోజులు జరిగిన పొలిటకల్ ఎఫైర్స్ అండ్ కో ఆర్డినేషన్ కమిటీ సమావేశాల్లోని పలు కీలక అంశాలపై చర్చించారు. మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ సమావేశాల్లో ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రటరీలతో పాటు వివిధ విభాగాల ఛైర్మన్లు పాల్గొన్నారు. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలకు సమాయత్తం అయ్యేందుకు 60 రోజుల ఎన్నికల ప్రణాళికను సిద్దం చేశారు. జనవరి 20వ తేదీ నుంచి ఇంటింటికి కాంగ్రెస్ నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. మరోవైపు, కాంగ్రెస్ పార్టీని వీడిన వారందరూ మళ్లీ తిరిగి పార్టీలో చేరాలంటూ పిలుపునిచ్చారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, విశాఖలో నిర్వహించే ఆందోళనల్లో రాహుల్ గాంధీ పాల్గొననున్నారు. అ తర్వాత అమరావతి, పోలవరం, ప్రాజెక్టులను రాహుల్ సందర్శించే విధంగా ప్లాన్ చేశారు. మరోవైపు, రాయలసీమ వెనకబాటుతనంపై ప్రియాంక గాంధీ, మల్లిఖార్జున ఖర్గేతో భారీ బహిరంగ సభలకు ప్లాన్ చేసింది కాంగ్రెస్ పార్టీ. ఈ క్రమంలోనే రాష్ట్రం మొత్తం ఆరు భారీ బహిరంగ సభలు నిర్వహించేలా పీసీసీ అధిష్టానం నిర్ణయించింది. ఇంటింట కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా అన్ని నియోజకవర్గాల్లో ప్రతి ఇంటికి కాంగ్రెస్ మేనిఫెస్టో అందించాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 685 మండలాల అధ్యక్షులతో పాటు, అధికార ప్రతినిధులకు ఎన్నికలకు సంబంధించిన శిక్షణా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఈ సమావేశంలో నిర్ణయించారు.

## ఆధ్యాత్మికతతో ఆకట్టుకున్న క్రిస్మస్ నాటక ప్రదర్శన

### ఎమ్మెల్యే రవీంద్ర నాథ్ రెడ్డి

**కడప సిటి డిసెంబర్ 16 సీమకిరణం:** గ్లోబల్ క్రిస్టియన్ ఎంపవ ర్మెంట్, సి.ఎల్.ఎఫ్ వారి ఆధ్వ ర్యంలో కడప సియస్ఐ చర్చి ప్రాంగణంలో క్రిస్మస్ కంటాటాను నిర్వహించారు. ఇందు లో కొరియా బృందం తెలుగులో పాటలు అద్భు తంగా పాడారు. ఈ కార్యక్రమము లో కమలాపురం ఎమ్మెల్యే రవీంద్ర నాథ్ రెడ్డి, రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ చైర్మన్ పులి సునీల్ కుమార్, బిషప్ ఐజాక్ వరప్రసాద్ జిల్లాలోని నలుమూలల నుండి దాదాపు 10 వేల మంది భక్తులు పాల్గొన్నారు. ఈ క్రిస్మస్ కంటాటా నాటక ప్రదర్శనకు కొరియా నుండి 70మందికి పైగా కళాకారులు పాల్గొని ప్రజలకు క్రీస్తు పుట్టుకను కళ్ళకు కట్టినట్లుగా చూపించడం జరుగుతుంది. అంతర్జాతీయ ప్రసంగీకులు పాల్ ఓక్సూ పార్క్ మాట్లాడుతూ ప్రపంచ మానవాళి పాపాలను తొలగించడా నికి యేసు క్రీస్తు జన్మించాడని వాక్య సందేశం అందించారు. ఈ కార్యక్ర మంలో ఆరు పాస్టర్స్ అసోసియేషన్ల పెద్దలు పాస్టర్ పి.మహేష్, పుల్లూరు శ్రీనివాసులు, షద్రక్ రాజు, మల్లెం విజయ భాస్కర్, బి.జాన్, దానియేలు, డేవిడ్ రాజ్, కే.శామ్యూల్ బాబు, విజయ్ కిశోర్, ప్రేమనందం, క్రైస్తవ ప్రముఖులు, నాయకులు వేదిక పైకి అహ్వానించ బడి ప్రజల క్షేమం కొరకు అధికారుల కొరకు ప్రార్థనలు చేసి క్రిస్మస్ కేక్ కట్ చేసి, అందరిపై యేసు క్రీస్తు ఆశీస్సులు మెండుగా ఉండాలని శుభాకాంక్షలు తెలిపారు.



## అంగన్వాడీల సమ్మెకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఆలూరు అసెంబ్లీ కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యులు చిప్పగిరి లక్ష్మీనారాయణ డిమాండ్

**హొళగుంద డిసెంబర్ 16సీమకిరణం:** ఎన్నికల ముందు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీ అక్కచెల్లెమ్మలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ఆలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న అంగన్వాడీల సమ్మెలో భాగంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్య దర్శి, ఆలూరు అసెంబ్లీ కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యులు చిప్పగిరి లక్ష్మీనారాయణ అంగన్వాడీలకు సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి వ్యవస్థను 1975లో శ్రీమతి ఇందిరా గాంధీ ప్రారంభించారని, భారత దేశంలో బాల బాలికలకు గర్భిణీ స్త్రీలకు ముఖ్యంగా పేద వారి పిల్లలకు పేద మహిళలకు పౌష్టికమైన ఆహారం అందడం లేదని గుర్తించి పౌష్టిక ఆహారం అందించాలనే ఉద్దేశంతో దేశంలో అంగన్వాడి వ్యవస్థను తీసుకొచ్చారని, కానీ ఈనాడు అంగన్వాడి మహిళలు చాలీచాలని జీతాలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ తమ కష్టాలను సైతం లెక్కచేయకుండా గర్భిణీ స్త్రీలకు చంటి బిడ్డలకు పౌష్టిక ఆహారం అందిస్తున్నారని,వారు అడుగుతున్న న్యాయమైన డిమాండ్లైన తెలంగాణ కన్నా అదనంగా వెయ్యి రూపాయలు జీతాలు పెంచాలని వారి ప్రధాన డిమాండు,ఉద్యోగ భద్రత కల్పించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26,000 ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలనీ, మినీ అంగన్వాడి కేంద్రాలను మెయిన్ అంగన్వాడీలో చేర్చాలని వర్కర్లకు హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వాలనీ, రిటైర్మెంట్ బెనిఫిట్ అయిదు లక్షల రూపాయలు పెంచాలనీ,పెన్షన్ 50% ఇవ్వాలనీ, రాజకీయ జోక్యం లేకుండా హెల్పర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చిప్పగిరి మండల అధ్యక్షులు దేగులపాడు మంజునాథ్, కరెంటు గోవిందు, ఎమ్మార్పీఎస్ హలహర్వి మండల అధ్యక్షులు గూల్యం యల్లప్ప, ఎస్సీ సెల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వరకుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు చిప్పగిరి వినోద్ కుమార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఖాజీపురం రాంబాబు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



### మురవణి గ్రామంలో గడపగడపకు పర్యటించిన

## ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

### వైసిపి నాయకులు పురుషోత్తం రెడ్డి, రామ్మోహన్ రెడ్డి

**పెద్దకడబూరు డిసెంబర్ 16 సీమకిరణం** మండల పరిధిలో ని పశ్చిమగోదావరి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి నిర్వహించారు. సంక్షేమ ప్రదాత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని మరువద్దని వైసీపీ యువ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ రామ్మో హన్ రెడ్డి కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో వైసీపీ నేతలు పర్యటిస్తూ సంక్షేమ పథకాలు అందుతు న్నాయా లేదా అని గ్రామస్తు లను అడిగి తెలుసుకున్నారు అంతేకాకుండా హెచ్ మురవణి గ్రామంలో సీఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిపై ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆరా తీశారు. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే మండల నాయకులకు తెలియజేయాలని లేకపోతే ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని గ్రామస్తులకు తెలియజేశారు. జరగబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిని అలాగే ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్మోహన్ రెడ్డిని మరోసారి గెలిపించాలని గ్రామస్తులకు ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు గురించి తెలిపారు. సీఎం జగనన్న ఎప్పటికీ మరిచిపోమని వృద్ధులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి , హెచ్ మురవణి గ్రామ సర్పంచ్ జానకమ్మ, దేవదానం, పెద్దకడబూరు సర్పంచ్ రామాంజనేయులు, రఘురాం, ఏపీవో రామన్న, రంగముని, బోయ ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.





## మానప్ప పాడె మోసి కన్నీటి వీడ్కోలు పలికిన ప్రభుత్వ విప్ కాపు

**రాయదుర్గం డిసెంబర్16 సీమకిరణం** కణేకల్ మండలంలోని బ్రహ్మసముద్రం గ్రామానికి చెందిన వైసీపీ పార్టీ సీనియర్ నాయకులు మానప్ప ఆచారి గత కొంతకాలంగా బాధపడుతూ నిన్నటి రోజు కన్నుమూశారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ కాపు రామచంద్రారెడ్డి శనివారం వారి స్వగ్రామం బ్రహ్మసముద్రం కి చేరుకొని నివాళులు అర్పించారు. మానప్ప ఆచారి పార్టీ కోసం ఎంతో కృషి చేశారని ఆయన మృతి పార్టీకి తీరని లోటన్నారు. మృతుడి పాడెను మోసి కన్నీటి వీడ్కోలు పలికారు.



# జాతీయస్థాయి క్రీడాకారులకు ప్రిన్స్ వహాబ్ ఆర్థిక సహాయం

### జార్ఖండ్, అండమాన్ నికోబార్ జాతీయస్థాయి పోటీలో సత్తా చాటాలి

**ఎమ్మిగనూరు డిసెంబరు 16 సీమకిరణం :** జాతీయ స్థాయి ఎస్.జి.ఎఫ్ ఫుట్ బాల్ పోటీలలో ఎన్నికైన క్రీడాకారులు సత్తా చాటి ఎమ్మిగనూరు కు మంచి పేరు తేవాలని ప్రిన్స్ స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షుడు వహాబ్ అన్నారు. ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో వై.ఎఫ్.సి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో పట్టణానికి చెందిన మాచాని సోమప్ప బాలికల పాఠశాల విద్యార్థిని సౌమ్య ఎస్.జి.ఎఫ్ అండర్-14 ఫుట్ బాల్ జట్టుకు జార?ండ్ రాష్ట్రంలోని రాంచీలో జరిగే పోటీలకు..దీక్ష కాలేజ్ విద్యార్థి ఈశ్వర్ ఎస్.జి.ఎఫ్ అండర్-17 ఫుట్ బాల్ జట్టుకు భారతదేశంలోని కేంద్ర పాలిత ప్రాంతమైన అండమాన్ నికోబార్ లో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా క్రీడాకారులను అభినందిస్తూ ట్రాక్ షూట్, స్టడ్ షూస్, క్యాప్స్, స్టాకింగ్స్ లను ఉచితంగా అందజేశారు. అనంతరం ప్రిన్స్ వహాబ్ మాట్లాడుతూ ప్రతిభకు పేదరికం అడ్డుకాకూడదని ఆర్థిక సహాయం అందించామన్నారు. అలాంటి వారికి చేయూత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు విజేతనాగరాజు, విశ్వనాథ్ రమేష్, సర్తాజ్, శేఖర్, ఓంకార్, రఘు, గుడికల్ వంశీ, పాలవీరేష్, తారక్, శివ తదితరులు పాల్గొన్నారు.



### హొళగుంద శ్రీ సిద్దేశ్వర రథోత్సవం

## ముహూర్తం ఖరారు

**హొళగుంద డిసెంబర్16సీమకిరణం:** మండల ప్రజలకు,కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా వెలసిన శ్రీ సిద్దేశ్వర రథోత్సవ వేడుకలకు శనివారం ముహూర్తం ఖరారు చేసినట్లు ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రాజా పంపన్న గౌడ్,శివశంకర్ గౌడ్ మరియు రాజా సిద్ధార్థ్ గౌడ్ లు పేర్కొన్నారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి నెల 13వతేదీన కంకణధారణతో శ్రీ సిద్దేశ్వర రథోత్సవం కార్యక్రమాలు ప్రారంభమవు తాయనీ,అలాగే ఫిబ్రవరి నెల16వతేదీన నాంది ఉత్సవం,17వతేదీన గజ ఉత్సవం, 18వతేదీన మహా రథోత్సవం,19వతేదీన లంకాదహన కార్యక్రమం,20వతేదీన వసంతోత్సవము కార్యక్రమంతో ఉత్సవాల ముగింపు కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమానికి ఆంధ్ర కర్ణాటక తదితర ప్రాంతాల నుండి అశేషంగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహిస్తారని అలాగే తమ మొక్కుబడులను తీర్చుకుంటారని వారు తెలిపారు.



## రోడ్డు ఇరువైపుల ముల్లకంపున తొలగిస్తున్న బోయ ఎల్లయ్య

### వైసీపీ నాయకులు బోయ ఎల్లయ్య, రంగముని

**పెద్దకడబూరు డిసెంబర్ 16 సీమకిరణం** మండల పరిధిలో కంబాలదిన్నె గ్రామంలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి యువనేత ప్రదీప్ రెడ్డి పురుషోత్తం రెడ్డి రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రోడ్డుకుఇరువైపులా ముళ్ళ కంపున తొలగించి గుంటలుగా మారిన రోడ్డును ఎర్రమట్టి వేయించే రోడ్డు బాగు చేయించిన వైసిపి నాయకులు బోయ అల్లయ్య మాట్లాడుతూ మా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి యువ నాయకులు ప్రదీప్ రెడ్డి. పురుషోత్తం రెడ్డి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కంబాలదిన్నె గ్రామంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకూడదని ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నాను రాబోయే రోజుల్లో ఇంకా పనులు చేస్తామని ప్రజలకు ఏదైతే అవసరం పడుతుందో మా దృష్టికి వచ్చిన 24 గంటల్లో పని పూర్తి చేస్తామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు.





## సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణ

**కడప రూరల్ డిసెంబర్ 16సీమకిరణం:** ఆంధ్రప్రదేశ్ కు జగనే మళ్లీ ఎందుకు కావాలంటే.. అనే కార్యక్రమం కడప నగరం 48 డివిజన్ సచివాలయం సమీపంలో డివిజన్ ఇంచార్జ్ బం గారు నాగయ్య యా దవ్ ఆధ్వర్యంలో స్థాని క ప్రజలు, లబ్ధిదా రులతో రామరాజు పల్లి సచివాలయంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల బోర్డు ను ఆవిష్కరిం చారు ఈ సందర్భంగా బంగారు నాగయ్య యాదవ్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి సీఎం అయినప్పుడు నుంచి ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ప్రజలకు అర్హులైన ప్రతి ఒక్కరికి కుల మతాల కు, పార్టీలకు అతీతంగా ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చిందని మాట్లాడారు. అనంతరం లబ్ధిదారులు సీఎం జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నగర అధ్యక్షుడు సుబ్బయ్య, వైఎస్ఆర్సీపీ నాయకులు జయ చంద్ర, వైసీపీ కార్యదర్శి బేడ బుడగజంగం జిల్లా నాయకులు డి.శ్రీరాములు, స్థానిక నాయకులు ఓబులేసు, డాక్టర్ ఓబుల్ రెడ్డి, మెప్మా ప్రసాద్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## ఇంటింటా సెమీ క్రిస్మస్ సంబరాలు

### డైరెక్టర్ ఎండి ప్రసాదరావు

**కడప కల్చరల్ డిసెంబర్ 16సీమకిరణం:** బాల యేసు దీవెనలు ప్రతి కుటుంబానికి అందించి, క్రీస్తు ప్రభువు జననాన్ని గూర్చిన సందేశాన్ని, ప్రాముఖ్యతను వివరిం చడమే క్రిస్మస్ పండుగ ముఖ్య ఉద్దేశమని ఆరోగ్యమాత పుణ్య క్షేత్రం డైరెక్టర్ ఫాదర్ ఎండి ప్రసాదరావు తెలిపారు. ఇంటింటా ముందస్తు క్రిస్మస్ వేడుకలు క్రిస్మస్ క్యారల్స్ లో భాగంగా ఐదవ రోజు కడప నగరంలోని 16,వ డివిజన్ ఇందిరా నగర్, సాయిబాబా నగర్, మామిళ్ళపల్లి, మౌంట్ పోర్ట్, రిమ్స్ తదితర ప్రాంతాలలోనిప్రసాద్ కుటుంబంలో క్రిస్మస్ కేకు కట్ చేసిఅంగరంగ వైభవంగా క్రిస్మస్ సంబరాలు జరుపుకునిక్రీస్తు జయంతి ముందస్తు శు భాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డిసెంబర్ 10వ తేదీ నుండి 16వ తేదీ వరకు, మూడు బృందాలుగా ఏర్పడి ఆరోగ్యమత పుణ్యక్షేత్రంలోని విశ్వాసుల కుటుంబాలను సందర్శిం చి బాల యేసు దీవెనలు క్రిస్మస్ ప్రాముఖ్య తను వారికి అందించను న్నామని, 23,వ తేదీ పుణ్యక్షేత్రం నందు సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించను న్నామని, అదే రోజు విచారణలోని ఢీకన్ గా పనిచేస్తున్న బ్రదర్ రవి రవికుమార్ గురువుగా అభిషేకింప బడుతారని, మోస్ట్ రెవ డాక్టర్ గాలి బాలి బిషప్ ద్వారా జిల్లాలోని గురువులు, కన్య స్త్రీలు కుటుంబ సభ్యుల కతోలిక విశ్వాసుల సమీక్షంలో గురు పట్టాభిషేక మహెూత్సవం నిర్వహించనున్నా మని, 24, అర్ధరాత్రి, 25 ఉదయం క్రిస్మస్ పండుగ ప్రత్యేక దివ్యబలి పూజను నిర్వహించనున్నామని, ఈ పండుగలో ప్రతి ఒక్కరు పాల్గొని బాల యేసు దీవెనలు పొందుకో వలని ఆయన ఆహ్వానిం చారు.ఈ కార్యక్రమంలో సహాయ డైరెక్టర్ విల్సన్, మదర్ జనరల్ సుపీరియర్ సెల్వి రాయప్పన్, శాంతి సేవా సొసైటీ వ్యవస్థాపకులు మడగలం ప్రసాద్, చర్చి పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.



### నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలను...

## కళాశాలకు మహర్దశ

### వైఎస్ఆర్సిపి ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షుడు వై రాజశేఖర్ రెడ్డి

**గుంతకల్లు డిసెంబర్ 16 సీమకిరణం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు హాస్టల్ల లో నాడు - నేడు ద్వారా అభివృద్ధి చెందాయని వైఎస్ఆర్సిపి ఐ టీ వింగ్ జిల్లా అధ్యక్షుడు వై రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గుంతకల్లు నియోజకవర్గ పరిధిలోని పామిడి మోడల్ స్కూల్ లో శనివారం నాడు - నేడు అభివృద్ధి పై వైఎస్సార్సీపీ ఐటీ వింగ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వై.రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ఎంతో అభివృద్ధి చేసిందన్నారు. ఇంతవరకు ఏ ప్రభుత్వం చేయనంత అభివృద్ధి ని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో 3 దశల్లో నాడు - నేడు పై 16వేల 25 కోట్ల రూపాయలకు పైగానే ఖర్చు చేశారన్నారు. మొదటిదశ లో రూ. 3662 కోట్లతో ఆగస్టు 15, 2021 పూర్తిచేసి రెండవ దశ కింద ఆగస్టు 2021 నుండి జులై 2022 వరకు మూడవ దశ లోఆగస్టు 2022 నుండి మిగతా అన్ని పాఠశాలలు అభివృద్ధి చేసి ప్రారంభం చేశారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 56703 పాటశాలల్లో,3280 హాస్టళ్ల ఇతర విద్యాసంస్థలని అభివృద్ధి చేశారన్నారు.కనుక అనేక విద్యా పథకాలు జగనన్న అమ్మఒడి ,విద్యా దీవెనజగనన్న విద్యా కానుక,వసతి దీవెనజగనన్న గోరుముద్ద,విదేశీ విద్యాదీవేన మన బడి నాడు నేడు తో పాఠశాలలు కళాశాలలుయూనివర్సిటీ లలో సమూల మార్పులు చేశారన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ఐటీ విభాగం నాయకులు జ్ఞానేశ్వర్ రెడ్డి, నారప్ప,నరేష్ తదితరులు పాల్గొన్నారు.




# నాకు జరిగిన అన్యాయం ఏ ఒక్క ఆడబిడ్డకు జరగకూడదు

**మహబూబాబాద్ ప్రత్యేక ప్రతినిధి డిసెంబర్ 16 సీమకిరణం:** వరంగల్ కు చెందిన పోలీస్ ఏఎస్పిగా పనిచేస్తున్న మామగా అయినటువంటి, రెగ్యునాయక్ పై చర్యలు తీసుకోవాలి, అతన్ని వెంటనే సస్పెండ్ చేయాలని, గార్ల మండలం, అంజనపురం చెందిన మహిళ యువతీ తేజావత్ శృతిభాయ్, ఆవేదనతో రాతపూర్వకంగా తల్లిదండ్రులతో కలిసి శనివారం మీడియాతో వివరాలు చెప్పడం జరిగింది. శృతి భాయ్ మాట్లాడుతూ..... రేగ్యనాయక్ పెద్ద కుమారుడైన శంకర్ తో గత మూడు సంవత్సరాల క్రితం తన తండ్రి చిలకబాబుతో మాట్లాడి పేదవాళ్లను చేసుకోవాలని కుటుంబంతో వచ్చి అందంగా ఉన్నావని, అతని కుమారునితో వివాహం చేసుకోవడం జరిగింది. నా తల్లిదండ్రులు పది లక్షలు రూపాయలు నగదును నా భర్త మరియు ఆయన తల్లిదండ్రులకు మూట చెప్పి, సుమారు ముప్పై లక్షల రూపాయలు ఖర్చు చేసి ఘనంగా పెళ్లి చేశారు. పెళ్లయిన తర్వాత రెండు నెలలు మాత్రమే మంచిగా చూసుకున్నారు. నా భర్త ఉద్యోగం కొరకు లండన్ వెళ్లాలని అందుకు యాభై లక్షల రూపాయలు ఖర్చవుతుందని, అందుకుగాను యాభై లక్షల రూపాయలు అదనపు కట్నం తీసుకురమ్మని నా భర్త ఇస్లావత్ శంకర్, అత్త ఇస్లావత్ లక్ష్మీబాయి, మామ ఇస్లావత్ రెగ్యనాయక్, ఆడబిడ్డ ఇస్లావత్ మయూరి నన్ను మానసికంగా శారీరకంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వేరే అమ్మాయిని పెళ్లి చేసుకుంటే నాకు నాలుగు కోట్ల రూపాయలు కట్నం వచ్చేదనీ మీ అయ్యా పది లక్షలు మాత్రమే ఇచ్చాడని భర్త వేధిస్తున్నాడు. నేను అదనపు కట్నం తేలేనని చెప్పడంతో వేధింపులు తీవ్రతరం చేస్తున్నారు. నా మామ ఏఎస్పీ అనే అహంకారంతో అదనపు కట్నం తేవాలని లేకుంటే విడాకులు ఇచ్చేయాలని నిత్యం వేధింపులు గృహ నిర్బంధన, అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. నా తల్లిదండ్రులు చాలా పేదవాళు ఉన్న ఆస్తులు అమ్మి నాకు పెళ్లి చేశారు. ఇట్టి విషయంపై అనేకసార్లు పెద్ద మనుషులకు చెప్పడంతో వారు పంచాయితీ పెట్టి వారికి నచ్చ చేప్పడం జరిగింది, అయినా వాళ్ల ప్రవర్తన మారలేదు. నాకు జరిగిన అన్యాయం ఏ ఒక్క ఆడబిడ్డకు జరగకూడదని, ఈ సమస్యను అధికారులు వెంటనే పరిష్కరించాలని నాకు న్యాయం జరగాలని. దుఃఖంతో శృతిబాయ్ తల్లిదండ్రుతో తేజావత్ చిలకబాబు మాజీ ఎంపీపీ రమాబాయి తదితరులు పాల్గొన్నారు.



సీమకిరణం
ఆదివారం 17 డిసెంబర్, 2023

# తెలుగుదేశం పార్టీ అధికారంలో వచ్చి తీరుతుంది

**అంగాన్వాడీల సమస్యలకు పూర్తిగా నెరవేర్చడానికి మా వంతు సహాయ సహకారాలు అందిస్తాం**

**కృష్ణా డిసెంబర్ 16 సీమకిరణం** : నందిగామలో అంగన్వాడీ టీచర్లు వర్కర్ల నిరవధిక నిరాహార దీక్షకు మద్దతు తెలిపి సంఘీభావం తెలియజేసిన మాజీమంత్రి ఎన్టీఆర్ జిల్లా



తెలుగుదేశం పార్టీఅధ్యక్షులు నెట్టెం శ్రీ రఘురామ్ నెట్టెం శ్రీ రఘురామ్ మాట్లాడుతూ అంగన్వాడీ ధర్నాలో రాష్ట్రవ్యాప్తంగా గత కొన్ని రోజులుగా లక్షమంది అంగన్వాడీ టీచర్లు, వర్కర్లందరూ రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నారు, ఈ నాలుగున్నరేళ్ల జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్ర ప్రజలను నమ్మించి చేసినటువంటి ద్రోహాల్లో ఈ అంగన్‌వాడీ సిబ్బంది కూడా ఉన్నారు, వారికి జీతాలు పెంచుతానని హామీ నేటికీ అమలుచేయని పరిస్థితి, ఈ నాలుగున్నరేళ్ల పాలనలో జగన్‌రెడ్డి ప్రజలకు ఎన్నికల ముందు చెప్పినటువంటి వాగ్దానాలు ఏమీ కూడా నేటికి అమలుకాలేదన్నారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు గారు 2018 నాటికే రూ.4200 ఉన్నదానిని ముందుగా రూ.7000 చేశారు, ఆ తర్వాత రూ.10500 చేయటం జరిగింది, ఈ జగన్‌మోహన్‌రెడ్డి 5 సంవత్సరాల క్రితం ఎన్నికల్లో అంగన్వాడీల టీచర్లు, వర్కర్లందరికి జీతాలు పెంచుతానని, తెలంగాణలో రూ.18000 ఇస్తున్నారు దానికంటే రూ.1000 ఎక్కువగా పెంచుతానని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చి ఏమాత్రం వారిని పట్టించుకోకుండా కేవలం రూ.1000 మాత్రమే పెంచిన కంటితుడుపుగా వారిని వదిలేశాడు, ఇదొక్కటే కాదు సీపీఎస్ రద్దు చేస్తానన్నాడు, మద్య నిషేధం చేస్తానన్నాడు ఇలాంటి ఎన్నో వాగ్దానాలను జగన్‌రెడ్డి పూర్తిగా మర్చిపోయాడు అంగన్‌వాడి సంఘాల వారితో మంత్రుల కమిటీ సమావేశంలో జీతాలు పెంచేది లేదు, మా దగ్గర డబ్బుల్లేవని చెబుతున్నారు, మరి ఆనాడు ఎలా ఎడాపెడా వాగ్దానాలు ఎందుకు చేశావు అని ప్రశ్నించారు, ఆనాడు అందరి నెత్తిమీద చేతులుపెట్టి మీకది చేస్తా ఇది చేస్తాని చెప్పిన జగన్‌మోహన్‌రెడ్డి నేడు మడమ తిప్పాడు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ కూడా ఒక సమంజసమైన రీతిలో ఒక క్రమబద్ధంగా ఆలోచనచేస్తూ ముందుకు పోయే పార్టీ, గత చంద్రబాబు గారి పాలనలో ప్రతి ఒక్క వర్గానికి కూడా లోటు బడ్జెట్‌లో ఉన్నా ఉన్నంతలోనే సంతృప్తిపరిచే విధానాన్ని అమలు చేశారు, ఉద్యోగులకు పెన్షన్‌లను రూ.200 నుంచి రూ.2000 చేశారు, ఒక ప్రక్కన అభివృద్ధి చేసుకుంటూ మరో ప్రక్క సంక్షేమాన్ని అమలు చేస్తూ ఆనాడు పరిపాలనసాగించారు.సంపద సృష్టిని పూర్తిగా నిరోధించిన జగన్‌మోహన్‌రెడ్డి, అమరావతిని మూలపడేశాడు, పోలవరాన్ని ముందుకు పోనీయడు, ఎక్కడ ఒక్క పరిశ్రమను పెట్టలేదు, 11.5లక్షల కోట్లు అప్పులు చేశాడు, ఇది ఎవరు భరించాలి, ఇలాంటి దుర్మార్గమైనటువంటి రాష్ట్ర ప్రభుత్వాన్ని మనం ఏనాడూ ఊహించలేదు, అంగన్వాడీ కేంద్రాల్లో తాళాలు పగులకొట్టిస్తున్నారు, బుద్ధుందా ఒక ప్రజా ప్రభుత్వం చేయాల్సిన పనేనా ఇది, నీకసలు పరిపాలించే అర్హత ఉందా అని ప్రశ్నించారు. రేపు తెలుగుదేశం పార్టీ అధికారంలో వచ్చి తీరుతుంది, అంగాన్వాడీల సమస్యలకు పూర్తిగా నెరవేర్చడానికి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాష్ట్ర తెలుగు మహిళ మాజీ కార్యదర్శి మన్నే కళావతి నాయకులుతోటనాగమల్లేశ్వరరావు(బుజ్జి) ,వేల్పుల బిక్షాలు పల్లెపోగునాగేశ్వరరావు ప్రభుదాస్,అయిలపోగు వెంకటేశ్వరరావు, మునగచర్ల సర్పంచ్ పంగులూరి నరసింహారావు, సిఐటియు నాయకులు, షేక్ ఖాసిం,కటారపు గోపాల్,తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు పిల్లలకు విషమిచ్చి తండ్రి ఆత్మహత్యాయత్నం

**రాయదుర్గం డిసెంబర్ 16 సీమకిరణం** కుటుంబ కలహాలతో క్షణికావేశానికి గురై ఓ వ్యక్తి కన్నబిడ్డలతోపాటు ప్రాణాలు తీసుకోవాలని బిడ్డలకు విషమిచ్చి తనూ తాగి ఆసుపత్రి



పాలైన విషాద ఘటన శుక్రవారం జరిగింది. శెట్టూరు మండలం అడవి గొల్లపల్లికి చెందిన వడ్డే గంగాధర్ కు గీతతో వివాహమైంది. వారం రోజులుగా దంపతుల మధ్య గొడవలు జరుగుతుండగా భార్య పుట్టినింటి బంధువులు గంగాధర్ దే తప్పని నిందించారు. దింతో తీవ్ర మనస్తాపానికి గురై 3 కుమార్తెలతో ఆత్మహత్యకు యత్నించాడు.

## మిడుతురులో అంబేద్కర్ విగ్రహం ఉరిగేంపు

**పెద్దవడుగురు డిసెంబర్16 సీమకిరణం** : మండల పరిధిలోని మిడుతూరు గ్రామంలో ఎస్సీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఊరేగింపు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.



ఈ కార్యక్రమానికి విగ్రహ దాత చామలూరు రాజగోపాల్ ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి ఎనలేని సేవలు చేశారని వారిని స్మరించుకోవడం మనందరి బాధ్యత అని భవిష్యత్తు తరాలకు ఆయన స్ఫూర్తి తెలియాలని ఉద్దేశంతోనే విగ్రహం ఏర్పాటు త్వరలోనే ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుండి ప్రజలు తరలి రావాలని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ అనిల్ కుమార్ శ్రీను హరికృష్ణ మహేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ

**ఎమ్మిగనూర్ డిసెంబర్ 16 సీమకిరణం:**మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు 14వ వార్డు ఇంచార్జ్



బంధనవాజ్ ఆధ్వర్యంలో 14వ వార్డు నందు, 153, బూత్ నంబర్లో బాబు షూరిటీ భవిష్యత్ కి గ్యారెంటీ కార్యక్రమం భాగంగా ఇంటింటికి వెళ్లి, బాబుతో నేను, అనే నినాదంతో గ్యారెంటీ పత్రాలను ప్రజలకు అందజేయడం జరిగింది. .ఈ కార్యక్రమంలో ,బూతు కన్వీనర్స్ మల్లేష్, వీరేష్ , లక్ష్మన్న, సెంటన్న, పట్టణ మైనార్టీ నియోజకవర్ కమిటీ అధ్యక్షులు హుస్సేన్ సార్, నజీర్, ఫరీద్, వలి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు..

## కురువ మహా గర్జన వేదికతో...

# కురువల ఐక్యమత్యాన్ని చాటి చెబుదాం

**మొలగవల్లి శశికళా కృష్ణమోహన్**

**హొళగుంద డిసెంబర్ 16సీమకిరణం:** కురువ మహా సింహ గర్జన వేదికతో కురువల ఐక్యమత్యాన్ని చాటి చెప్పాలని కురువ మహా సింహ గర్జన వేదిక నిర్వాహకురాలు మొలగవల్లి శశికళ కృష్ణమోహన్ అన్నారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ భిరలింగేశ్వర స్వామి ఆలయ ఛత్రంలో బళ్లారి డిప్యూటీ మాజీ మేయర్ శశికళ కృష్ణమోహన్ హొళగుంద కనకశ్రీ యూత్ నాయకులు మరియు సంగోళ్లి రాయన్న అభిమానులు శాలువా గజమాలతో వారిని ఘనంగా సన్మానించి ఆహ్వానించారు.అనంతరం శశికళ కృష్ణమోహన్



ఆధ్వర్యంలో జరిగే ఈనెల 24వ తేదీన ఆలూరుడిగ్రీ కళాశాలలో జరిగే చలో ఆలూరు మహ సింహ గర్జనకు వారు మాదాసి కురువ, మాదారి కురువ కుల బాంధవులకు, కనక శ్రీ యూత్ నాయకులు, పెద్దలకు , సంగొల్లి రాయన్న అభిమానులకు, పిలుపునిచ్చి కరపత్రాలు అందజేసి కురువ సింహ గర్జన ను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ,జిల్లా నాయకులు , మరియు తాలూకా నాయకులు ,మాదాసి కురువ మదారి కురువ నాయకులు,కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### విలువలు సంరక్షించబడిన సమాజమే...

## విజ్ఞాన పథంలో పయనిస్తుంది

**ఆస్పరి డిసెంబర్ 16సీమకిరణం** : ఆధ్యాత్మిక ప్రగతి లేకుండా భౌతికవాదంతో సంపూర్ణ వికాసం, శాంతి సౌఖ్యాలు లభించవని, మన మహర్షులు మనకందించిన భారతీయ



విలువలు సంరక్షించి, పాటించినపుడే సంపూర్ణ వికాసం సిద్ధిస్తుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆలూరు మండలం, పుటుకులమర్రి గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ధార్మిక సభా కార్యక్రమంలోవారు ప్రసంగించారు. అంతకు ముందు గోమాతతో నగర సంకీర్తన శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అర్. విశాలక్ష్మి శివారెడ్డి, టి. జగన్నాథ్ రెడ్డి, వీరారెడ్డి, మోహన్ రెడ్డి, చంద్రారెడ్డి, అర్చకులు రామస్వామి , జె. రంగస్వామి, భజన గురువు కురువ లోకేశ్, భజన మండలి అధ్యక్షులు భాస్కర రెడ్డి, హార్మోనిష్టు కురవ సంజన్న, తబలిష్టు బోయ రామాంజనేయులు, ఈడిగ చిన్న సుంకన్న, బోయ నాగరాజు, కె.పెద్దాంజనేయులు, కె. లక్ష్మణ్ణతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి లీగల్ సెల్ సమావేశానికి ఆహ్వానం

**పెనుకొండ డిసెంబర్ 15 సీమకిరణం** : అనంతపురం జిల్లా, సత్య సాయి జిల్లా వైఎస్ఆర్సిపి లీగల్ సెల్ సమన్వయ కమిటీ మీటింగ్ అనంతపురం నందు 23 12 2023



తేదీన జరుగుచున్నది దీనికి ముఖ్య అతిథిగా మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మరియు ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, జిల్లా స్థాయి ప్రజాప్రతినిధులు అందరూ హాజరవుతున్నారు, దీనికి సంబంధించి శనివారం జోనల్ ఇంచార్జ్ లోకేశ్వర్ రెడ్డి వైఎస్ఆర్సిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు ఉమాపతి మరియు సత్యసాయి జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి పెనుకొండ బార్ హాల్ నందు బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు తో కలిసి సమావేశము నిర్వహించి, వైఎస్సార్సీపీ న్యాయవాద కుటుంబ సభ్యులను ఆహ్వానించారు సమావేశంలో చర్చించే అంశాల గురించి వారు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వారు ఇటీవల ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా నియమించబడినందున బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శివశర్మ, మోహన్ నాయక్, శ్రీనివాసులు, విక్రాంత్ నాయక్, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ అశ్వత్థ నారాయణ, ఏ జి పి భాస్కర్ రెడ్డి, నాగిరెడ్డి బాలాజీ, జావిద్, నాగార్జున, గొల్ల లక్ష్మీనారాయణ, హరి,తదితరులు పాల్గొన్నారు.

### సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## హిందూ ధర్మ సమ్మేళన మహాసభ

**దేవనకొండ నవంబర్ 16సీమకిరణం** : మండల కేంద్రమైన దేవనకొండలో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ఎఫ్ ఆర్ హైస్కూల్ నందు ఉదయం 10




ఉదయం హిందూ ధర్మ సమ్మేళన మహాసభ జరుగుతుందని హిందూ ధర్మ కార్యకర్తలు తెలిపారు.ఈ కార్యక్రమానికి దేవనకొండ మండలం నుండి అశేష జన వాహిని తరలి వస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమం నిర్వహించుటకు గాను మండలములోని పెద్దలు ప్రజలు సంపూర్ణ సహకారాలు అందించారని తెలిపారు.అలాగే ఈ కార్యక్రమంలో దేవనకొండ,ఆస్పరిమండలాల లోని గ్రామ గ్రామాలలో పర్యటిస్తూ ప్రజలకు కరపత్రాలు అందిస్తూ ఈ యొక్క ధర్మ సమ్మేళనకు రావాలనీ ఆహ్వానించామని కార్యకర్తలు తెలిపారు.సమరత సేవా ఫౌండేషన్ కార్యకర్తలు గ్రామ గ్రామాన పర్యటించి కరపత్రాలు ఇస్తూ ప్రజలను ఈ సమ్మేలానికి రమ్మని సాదరంగా ఆహ్వానించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తలైన శ్రీ మాత అనంతగిరి మాతాజీ,అమ్మ ఓడికుటీరం, కామారం, ఎస్ ఎస్ ఎఫ్ ప్రాంత ధర్మ ప్రచారక్ శ్రీ ముద్దు సాయిరాం, జిల్లా సంయోజక్ కర్నూలు శ్రీ జోగయ్య శర్మ వీరు ప్రధాన వక్తలుగా దేవనకొండ మండలానికి వస్తున్నారని ధర్మకర్తలు తెలిపారు.

## జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడిగా: తప్పిడు వాల్మీకి శివ



**రాయదుర్గం డిసెంబర్ 16 సీమకిరణం** : గుమ్మగట్ట మండలం కలుగోడు గ్రామానికి చెందిన తప్పిడు వాల్మీకి శివ వైసిపి జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. శుక్రవారం వైసీపీ పార్టీ అనుబంధ కమిటీల్లో పలువురికి చోటు దక్కింది. అందులో భాగంగానే బీసీ సెల్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యేందుకు తనకు సహకరించిన ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డికి, సతీమణి కాపు భారతికి, జడ్పిటిసి టెంకాల మహేష్ కు, మండల కన్వీనర్ కు శివ శనివారం కృతజ్ఞతలు తెలిపారు.

## భారతదేశంలో మోడీ ప్రభుత్వం ఏర్పడ్డాకే రోడ్లు బాగుపడ్డాయి

**రాయదుర్గం డిసెంబర్ 16 సీమకిరణం** గుమ్మగట్ట మండలం తాళ్లకేర గ్రామంలో శనివారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జింక




వసుంధర ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యమును సాకారం చేస్తున్న గొప్ప నేత నరేంద్ర మోడీ అని కొనియాడారు. మోడీ ప్రభుత్వం ఏర్పడ్డాకే రోడ్డు బాగుపడ్డాయని పేర్కొన్నారు.

## ఆసుపత్రి సిబ్బంది ఇచ్చిన వివరణ పై...

# స్పందించిన శివరామ కృష్ణంరాజు

**ఆసుపత్రిలో లౌడ్ స్పీకర్, సంగీత పరికరాలతో కార్యక్రమం రోగులకు ఇబ్బంది కాదా**

**బిక్కవోలు డిసెంబర్ 16 సీమకిరణం:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలు మీడియా హౌస్ లో బిజెపి అనపర్తి నియోజకవర్గం కన్వీనర్ శివరామకృష్ణం రాజు పత్రికా సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ఘటన పై ఆసుపత్రి సిబ్బంది ఇచ్చిన వివరణ పై ఆయన స్పందించారు.ఆసుపత్రిలో లౌడ్ స్పీకర్, సంగీత పరికరాలతో కార్యక్రమాలు నిర్వహించడం రోగులకు ఇబ్బంది కాదా అని ఆయన ప్రశ్నించిన దానికి ఆసుపత్రి సిబ్బంది ఇచ్చిన సమాధానం అన్యమత ప్రచారం జరగలేదు ఇది అపోహ అంటూ ఇచ్చిన సమాధానం హాస్యాస్పదంగా ఉందని ఆయన అన్నారు. తమ కార్యకర్తలు హాస్పటల్ సూపరెంటెంట్ గదిలో అడిగిన ప్రశ్నలకే రోగులు డిస్టర్బ్ అయ్యే అవకాశం ఉందంటూ అన్న డాక్టర్లకి అంత లౌడ్ స్పీకర్లతో కార్యక్రమం నిర్వహించడం రోగులకు ఇబ్బంది కాదా అనేది వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నామని నిజంగా క్రిస్మస్



వేడుకలే చేయాలి అనుకుంటే ఆసుపత్రిలో నిశ్శబ్ద వాతావరణంలో చేయవచ్చని కానీ పెద్ద పెద్ద శబ్దాలతో ఆసుపత్రిలో క్రిస్మస్ వేడుకలు చెయ్యడమే కాకుండా విషయాన్ని విషయాన్నీ తప్పుదారి పట్టించకుండా తప్పిదాన్ని సరిదిద్దుకుని రోగులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆయన కోరారు. సమర్థిస్తూ ప్రశ్నించే గొంతుకను నొక్కడానికి ప్రయత్నిస్తే, చట్ట ప్రకారంగా పోలీసు వారికి, జిల్లా అధికారులకు, కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లి ప్రజల తరుపున బీజేపి పోరాడుతుందని, దీనిపై త్వరలో లిఖిత పూర్వకంగా అర్జీ దాఖలు చేస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తోటకూర వెంకటేశ్వర రావు మాట్లాడుతూ వికసిత భారత్ సంకల్ప యాత్రలో కేంద్ర పథకాల పై అవగాహన కల్పిస్తున్నామని, ఇది బిక్కవోలు, అనపర్తి, పెదపూడి మండలాలలో పూర్తి అయ్యిందని 22 వ తేదీ నుండి రంగంపేట మండలంలో జరుగుతుందని దేనికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో కన్వీనర్ వెంకటరమణ, బిక్కవోలు మండల అధ్యక్షులు పవన్ కుమార్ రెడ్డి, రాంబాబు పాల్గొన్నారు.

### మార్కులు,ర్యాంకులే కాదు విద్యార్థిలో ప్రతిభను వెలికితీసే పిల్లల పండుగను ప్రభుత్వంమే నిర్వహించేవిధంగా

# ప్రయత్నం చేస్తాను

**గన్నవరం జడ్ పి టి సి సభ్యురాలు అన్నవరపు ఎలిజా బేత్ రాణి**

**కృష్ణా డిసెంబర్ 16సీమకిరణం** : ప్రతి విద్యార్థి లోని ప్రతిభను వెలికి తియ్య టానికి పిల్లల పండుగ ఒక గొప్పవరంగా భావించాలి ఈ కార్యక్రమం ప్రభుత్వం మే జెరిపేటట్లు



ప్రయత్నం చేయాలి అని గన్నవరం జెడ్ పి టి సి సభ్యురాలు అన్నవరపు ఎలిజా బేత్ రాణి అన్నారు.ఆమె మాట్లాడుతు విద్యార్థులు యెక్కువమంది ర్యాంకులు, యెక్కువ మార్కులు, తెచ్చుకోలేదని నా జీవితం వృదా అయిందని అనుకుంటారు.కానీ ఈ పిల్లాల పండుగ జరుపటం వలన ప్రతి విద్యార్దులలోని ప్రతిభను చిత్రలేకానం, పాటలు,ప్యాన్సీడ్రస్, యేక పాత్రబినయం, శాస్త్రీయనృత్యం జానపద నృత్యం, కథచెప్పటం, కధరాచన, మట్టితో బొమ్మలు, పద్యాలు,స్పెల్ –బి, ఉపన్యాసం, వేస్టు మేటిరియాలతో ఆర్థికల్స్ తయారీ,ప్రకృతి చిత్రణ, సంగీతం, ఇంకా యెన్నో వెలికి తీసినప్పుడే పిల్లలుపరి పూర్ణ వ్యక్తులుగా గుర్తించబడతారు.వారి మనోధైర్యాన్ని నింపటానికి తొడపడతాయి మన చూట్టు ఉన్న జీవరాశుల్ని,సమాజాన్ని పలికించటం మైమరచి నృత్యం మాడటం. అటువంటిఉత్తమ సాంప్రదాయాన్ని పిల్లల పండుగను జరపటం ఎంతో ఉపయోగకరం అని అన్నారు.విద్యార్థి దశ నుండి తన జీవిత లక్ష్యాన్ని ఎంచుకోవడానికి, ఉపయోగపడుతుంది దని, అందుకు ప్రతి నియోజక వర్గ స్థాయిలో డివిజన్, జిలా స్థాయిలో జరపవలసి ఉంది. ఇందుకు నేను ప్రజా ప్రతినిధులతోను ఉపాధ్యాయులుతో మరియు యం యల్ ఏ వల్లభనేని వంశీ మోహన్ తో మాట్లాడి వారి అనుమతితో ప్రభుత్వం తోనే నిర్వహించే విధంగా మాట్లాడాతానని అని ఆమె తెలిపారు.

### ఈ నెల 18 వ తేదీ న కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో

# జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం

**మండల, డివిజన్,మునిసిపల్ కార్యాలయాల్లో కూడా జగనన్నకు చెబుదాం స్పందన ..ప్రజల నుండి వినతుల స్వీకరణ : జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన**



**కర్నూలు డిసెంబర్ 16** ఈనెల 18 వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడా జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# బెంబేలెత్తిస్తున్న గ్రామ సింహాలు

**చిన్నారులు కనిపిస్తే మూకుమ్మడి దాడులు**

**రాత్రివేళల్లో బయటకు రావాలంటే జంకుతున్న ప్రజలు**

**మండల కేంద్రం లో దాడులకు పాల్పడుతున్న వైనం**

**పట్టించుకోని సంబంధిత అధికారులు**

**దేవనకొండ డిసెంబర్ 16సీమకిరణం** : మండల కేంద్రంలోని వీధులలో కుక్కల దాడులతో ప్రజలు వణికిపోతున్నారు.ఎప్పుడు ఏవైపు నుంచి కుక్క దూసుకొస్తుందోనని భయంతో జంకుతున్నారు. కుక్కల స్వైర విహారం రోజురోజుకు పెరిగిపో తుంది, ప్రతి



చోట కుక్కల బెడద అధికంగా ఉంది. వీధి వీధిన రాత్రింబగళ్ళు కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. కొన్ని వీధుల్లో కుక్కలు ప్రజలను కరుస్తున్నాయి. ముఖ్యంగా చిన్న పిల్లలకు ప్రమాదకరంగా ఉంది. చిన్నపిల్లలు, వృద్ధులు కుక్కల భయానికి ఇంటి నుండి బయటికి అడుగు పెట్టలేక పోతున్నారు. పిల్లలు స్కూలుకు వెళ్లేటప్పుడు తిరిగి వచ్చేటప్పుడు ఏప్రక్క నుంచి ఏకుక్క వస్తుందేమోనని పిల్లల తల్లిదండ్రులు ప్రతిరోజు భయపడుతున్నారు. ఎక్కడ చూసిన కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతున్నాయని.. బయట తిరగాలంటేనే భయపడాల్సిన పరిస్థితులు ఉన్నాయని మహిళలలు, ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీధి కుక్కల బెడతతో అసలు ఒంటరిగా తిరగలేకపోతున్నామని కుక్కల బాధితులు లబోది బోమంటు న్నారు. పలు మార్లు అధికారులకి ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేదని బాధితులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఊరకుక్కల బెడద ప్రజలను హడలెత్తిస్తోంది. పంచాయితీ పరిధిలోని మెయిన్ రోడ్డు, బిల్డింగ్ లు, చాకలి వీధి, ఎర్రగోటి, ప్రధాన రహదారి, గవర్నమెంట్ హాస్పిటల్ ముందు ఉన్న వీధులలో, వైన్ షాప్, బస్టాండ్ వీధుల్లో కుక్కలు గుంపులుగా హల్చల్ చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. కుక్కల బెడదపై ఎన్ని సార్లు విన్నవించి, ఫిర్యాదు చేసినా పంచాయతీ వారు,ఇతర అధికారులు పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కుక్కల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### గన్నవరం బాలికల పాఠశాలలో ద్వితీయ బాలోత్సవం పాల్గొన్న

# శాసన సభ్యులు డా వల్లభనేని వంశీ

**కృష్ణ బ్యూరో డిసెంబర్ 16 సీమకిరణం** గన్నవరంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో బాలల ద్వితీయ వార్షికోత్సవం సాంస్కృతిక కార్యక్రమాలలో ముఖ్య




అతిథిగా పాల్గొన్న గన్నవరం శాసన సభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీ.శాసన సభ్యులు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో కోలాటం, నృత్య ప్రదర్శన, జానపద సాంస్కృతిక నృత్య కళారూపాలు ప్రదర్శించబడ్డాయి.ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు వల్లభనేని వంశీ తో పాటు, మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు,ఎంపీపీ అనగాని రవి,జడ్పిటిసి సభ్యులు ఎలిజబెత్ రాణి,మండల పార్టీ అధ్యక్షుడు నీలం బాలు, కోఅప్షన్ సభ్యులు ఎమ్.డి గౌసాని,సచివాలయం మండల కన్వీనర్ కైలే శివ కుమార్,పరంధామయ్య,బీసీ విభాగం రాష్ట్రం కార్యదర్శి జలసూత్రం రాంమోహన్ రావు, వైసీపీ పట్టణ అధ్యక్షుడు తిరువీధి రంగారావు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి కాదు.. నీ అరాచకానికే టీడీపీ అడ్డు పడుతుంది

**బాధితులకు పరిహారం ఇచ్చి అభివృద్ధి చెయ్ ఎవరొద్దన్నారు....కేతిరెడ్డిని చూసి ధర్మవరం ప్రజలు భూతంలా భయపడుతున్నారు**

**నువ్వు గుడ్ మార్నింగ్ చెబుతున్నావ్.. ప్రజలు నీకు గుడ్ బై చెబుతున్నారు....ధర్మవరంలో ధర్మాన్ని కాపాడింది తెలుగుదేశం పార్టీనే**

**రెడ్ బుక్ లో నీ పేరు ఉంది.. భయపడకు అన్నీ ఇచ్చేస్తాం...ఎమ్మెల్యే కేతిరెడ్డికి.. పరిటాల శ్రీరామ్ స్ట్రాంగ్ కౌంటర్**

**ధర్మవరం డిసెంబర్ 16 సీమకిరణం** : శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలో జరుగుతున్న ఏ అభివృద్ధి కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ అడ్డుపడలేదని.. ఎమ్మెల్యే కేతిరెడ్డి చేస్తున్న అరచకానికి మాత్రమే అడ్డుపడుతున్నామని.. టీడీపీ నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ స్పష్టం చేశారు. ధర్మవరంలో అభివృద్ధికి టీడీపీ అడ్డుపడుతోందంటూ కేతిరెడ్డి చేసిన నిరసన కార్యక్రమంపై ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ధర్మవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గంలో కేతిరెడ్డి ఎంత దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని చెప్పేందుకు జిల్లేడు బండ ప్రాజెక్టు ఒక్కటి చాలన్నారు. 4గ్రామాలను, 17వందల ఎకరాలను ముంచేస్తూ ప్రాజెక్టు కడుతుంటే.. కనీసం నిర్వాసితులతో మాట్లాడాల్సిన అవసరం లేదా అని నిలదీశారు. వారికి పరిహారం ఇవ్వకుండా అంత హడావుడిగా ఎందుకు పనులు చేస్తున్నారని ప్రశ్నించారు. వారు ఆత్మహత్యలే శరణ్యమంటే.. టీడీపీ బాధితుల పక్షాన నిలబడిందన్నారు. అదానీ పవన్ ప్లాంట్ కోసం రోడ్డు నిర్మించాలని.. తాడిమర్రిలో ఏళ్ల తరబడి ఉంటున్న ఇళ్లను నిర్దాక్షిణ్యంగా కూల్చివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడి ప్రజలతో కనీస సంప్రదింపులు జరపకుండా కనీసం సమయం కూడా ఇవ్వకుండా ఇళ్లు కూలిస్తే ఆ బాధ ఎలా ఉంటుందో తెలుసా అని నిలదీశారు. అలాగే కదిరి రైల్వే గేట్ దగ్గర ఆర్ఓబి బ్రిడ్జి విషయంలో కూడా అలానే వ్యవహరించారని.. ప్రజలను ఇలా అడుగడుగునా బాధ పెడుతూ నష్టపరుస్తున్నప్పుడు ప్రతిపక్షంగా స్పందిస్తే తమపై బురద జల్లుతున్నారని ఫైర్ అయ్యారు. కూరగాయల మార్కెట్ ను 8కోట్ల గుడ్ విల్ కు తీసుకుని.. ఏడున్నర కోట్లతో నిర్మించావని.. అది ఎవరికైనా ఉపయోగపడుతోందా అని నిలదీశారు. దానిని అస్తవ్యస్థం చేసి.. సామాన్యలకు అన్యాయం చేశావని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ హాయంలో ఇళ్ల పట్టాల కోసం వేల ఎకరాలు సేకరిస్తే.. మీ అనుచరులకు అనుకులంగా ఉండే చోట ప్లాట్లు ఇచ్చి.. సామాన్యులకు నివాస యోగ్యం కాని చోట స్థలాలు ఇచ్చారన్నారు. పైగా ఒక ఎమ్మెల్యేగా ఉండి కులాల గురించి



మాట్లాడే స్థాయికి దిగజారిపోయావన్నారు. మరిమేకలపల్లిలో ఏ సామాజిక వర్గ ప్రజలకు న్యాయం చేశావో చెప్పాలన్నారు. ధర్మవరంలో మైనార్టీల మనోభావాలు దెబ్బతినేలా కబరస్తాన్ ను కూల్చివేస్తే.. తాము ప్రశ్నించామన్నారు. తాము వీటిని ప్రశ్నిస్తే.. అభివృద్ధికి అడ్డుపడినట్టా అని నిలదీశారు...

**గుడ్ మార్నింగ్ కాదు.. ప్రజలు గుడ్ బై చెబుతున్నారు..** ఇంత అరాచకాలు చేస్తున్న కేతిరెడ్డిని చూస్తే ధర్మవరం ప్రజలు దెయ్యంలా భయపడుతున్నారన్నారు. నువ్వు ఎక్కడికైనా వెళ్తే.. భూతంలా చూసి పారిపోతున్నరన్నారు. ధర్మవరం చుట్టు పక్కల కొండలు కరుగుతున్నాయి.. కానీ ధర్మవరం అభివృద్ధి మాత్రం కనిపించడం లేదన్నారు. ధర్మవరంలోకి ప్రవేశించే అన్ని వైపులా ఉన్న రోడ్ల సంగతి చూడాలని హితవు పలికారు. అంతా బాగున్న చోట, గ్రామాల్లో గుడ్ మార్నింగ్ చేస్తున్నావ్ కానీ.. సమస్యలు ఉన్న చోట నువ్వు గుడ్ మార్నింగ్ చేయడం లేదని విమర్శించారు. ధర్మవరంలో ఆత్మహత్యలు చేసుకుంటున్న చేనేతల గురించి కానీ.. ఇతర సమస్యల మీద స్పందిస్తే బాగుంటుందని సూచించారు. ఒకప్పుడు జోలె పట్టావ్.. మరి ఇప్పుడు ఏమైంది జోలె అని ప్రశ్నించారు. అందుకే నవ్వు గుడ్ మార్నింగ్ అని జనంలోకి వెళ్తుంటే.. ప్రజలు వెనుక నుంచి గుడ్ బై చెబుతున్నారన్నారు. ఉదయం 10గంటల వరకు కనిపించే ఎమ్మెల్యే ఆ తర్వాత ఎక్కడా కనిపించరన్నారు. సెంటు భూమిలేని దగ్గర నుంచి వందల ఎకరాలు ఎలా సంపాదించావో అన్ని లెక్కలు తీస్తామన్నారు. వందల ఎకరాలు పేదల నుంచి లాక్కొని.. నీ అనుచరులకు ఇచ్చేందుకు భూ మాయ చేస్తున్నావని.. ఇవన్నీ టీడీపీ వచ్చాక విచారణ జరుగుతుందన్నారు...

**రెడ్ బుక్ లో నీ పేరు ఉంది కేతిరెడ్డి..** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రెడ్ డైరీ గురించి మాట్లాడుతున్నావ్ కేతిరెడ్డి.. అందులో నీ పేరు కచ్చితంగా ఉంటుందని శ్రీరామ్ అన్నారు. నీతో పాటు నీ చెంచాలు, ప్రజల్ని ఇబ్బంది పెట్టే అధికారుల పేర్లు ఉంటాయన్నారు. వాటిన్నింటి వివరాలు ఇస్తాను గుర్తుండేలా బ్యాక్ పాకెట్ లో పెట్టుకోవాలని సూచించారు. మరోవైపు చంద్రబాబులా రాజకీయాలు చేసేలా ఉంటే చచ్చిపోయేది మేలని చేసిన వ్యాఖ్యల మీద తీవ్రంగా స్పందించారు. ఆ రోజు టీడీపీలో ఉండగా మీ నాన్న హత్యకు గురైతే మీ కుటుంబానికి చంద్రబాబుతో పాటు మొత్తం టీడీపీ అండగా ఉందన్నారు. ఇదే చంద్రబాబు నైతికత అని.. కానీ నవ్వు ఆ రోజు కాంగ్రెస్ అధికారంలో ఉందని ఆ పార్టీలోకి వెళ్లావని.. మరి నీ నైతికత ఏంటని ప్రశ్నించారు. టీడీపీ హయాంలో ఏం చేశారు.. ఏం జరిగిందని ప్రశ్నిస్తున్నావ్.. అది చెప్పాలంటే చాలా లిస్ట్ ఉందన్నారు. ఆ రోజు ధర్మవరంలో టీడీపీ ధర్మం కోసం పోరాడింది టీడీపీనేనని అందుకే మీ నాన్న ఇక్కడికి వచ్చి పోటీచేయకలిగారన్నారు. ఇప్పుడు నువ్వు ధైర్యంగా నిలబడ్డా.. అది టీడీపీ ఇచ్చిన ధైర్యం మాత్రమేనన్నారు. ప్రతిపక్షం ఎలా ఉండాలో కూడా చెబుతున్నావ్.. అంత తొందర ఎందుకు మరో నాలుగు నెలల్లో ప్రతిపక్షంలో కూర్చుంటావ్ అప్పుడు చెప్పు నీ పాఠాలు అని ఎద్దేవా చేశారు. ధర్మవరంలో అభివృద్ధికి టీడీపీ ఎప్పటికీ సహకరిస్తుందని.. కానీ నువ్వు చేసే సైకో పనులకు అడ్డు కూడా పడుతుందని శ్రీరామ్ స్పష్టం చేశారు.

# కరువు సహాయక చర్యలు చేపట్టాలి

**సిపిఐ డిమాండ్**

**సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య**

**పెద్దకడుబూరు డిసెంబర్ 16సీమకిరణం** : మండల కేంద్రంలో స్థానిక సిపిఐ కార్యాలయం నందు సమావేశం శనివారం ఏర్పాటు చేయడం జరిగింది... ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ, రైతు




సంఘం నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి భాస్కర్ యాదవ్ సిపిఐ మండల కార్యదర్శి వీరేష్ రైతు సంఘం ఆంజనేయ అధ్యక్షన ఈ సమావేశం జరిగింది కర్నూలు జిల్లాలో కొన్ని మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించి, కొన్ని మండలాలను ప్రకటించక పోవడం దారుణమన్నారు. జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కేవలం 2 హెక్టార్లకు మాత్రమే నష్టపరిహారం ఇస్తామని చెప్పడం సరైంది కాదని రైతులు ఎన్ని ఎకరాలు సాగు చేస్తే అన్ని ఎకరాలకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ఖరీఫ్ సీజన్ లో వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు వేసిన పంటలు పండక రైతులు తీవ్రంగా నష్టపోయి అప్పుల ఊబిలో కూరుకుపోయారన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక పోవడంతో పెట్టిన పెట్టుబడి కూడా చేతికి రాక పోవడంతో రైతులకు ఆత్మహత్యలే శరణ్యమన్నారు. కావున ప్రభుత్వం స్పందించి తక్షణమే రైతులకు 2 లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేయాలని, ఇన్సూరెన్స్ డబ్బులు, పంట నష్ట పరిహారం పెరిగిన పెట్టుబడికి అనుగుణంగా ఇవ్వాలన్నారు. పంట వేసి నష్టపోయిన ప్రతి రైతుకు పత్తి, వేరుశనగకు ఎకరానికి 40 వేల రూపాయలు, మిరప, ఉల్లికి 70 వేలు, పండ్లతోటలకు ఎకరానికి లక్ష రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని మహాసభలలో చర్చిండం జరుగుతుందని తెలిపారు. ఈ మహాసభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి. రామచంద్రయ్య, ప్రధాన కార్యదర్శి కె. వి. వి. ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మి రెడ్డి, జిల్లా కార్యదర్శి జగన్నాథం, సిపిఐ కార్య వర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య, ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి రంగన్న లు హాజరవుతున్నారని తెలిపారు. కావున ఈ మహాసభలకు మండలం నుంచి అధిక సంఖ్యలో నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిక్కన డోల హనుమంతు రామాంజనేయులు రసూల్ పంపపతి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు...

### అంగన్వాడి టీచర్ల, హెల్పర్ల సమస్యలను

# వెంటనే పరిష్కరించాలి

**ఆళ్ళగడ్డ జనసేన పార్టీ డిమాండ్**

**సుప్రీంకోర్టు తీర్పు మేరకు గ్రాట్యుటీ విధానాన్ని వీరికి అమలు చేయాలి**

**ఆళ్ళగడ్డ, డిసెంబర్ 16సీమకిరణం** :: ఆళ్ళగడ్డ పట్టణంలో ఎమ్మార్వో ఆఫీస్ నందు ఐదవ రోజు జరుగుతున్న అంగన్వాడి టీచర్ల నిరవధిక సమ్మెకు , జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు ఆళ్ళగడ్డ నియోజకవర్గం జనసేన నాయకులు ఇరిగేల రాంపుల్లారెడ్డి,ఆళ్ళగడ్డ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య,



ఇరిగేల సూర్య నారా యణ రెడ్డి, ఇరిగేలా విశ్వనాథరెడ్డి అంగ న్వాడి టీచర్ల, ఆయాల నిరవధిక సమ్మెకు సం పూర్ణ మద్దతు తెలిపా రు. అనంతరం ఇరిగే ల రాంపుల్లారెడ్డి, మైలే రి మల్లయ్య మీడియా తో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కారించాలని,ఈ రాష్ట్రంలో పసి పిల్లల దగ్గర నుండి పండు ముసలి వాళ్ళ నోరు దగ్గర అన్నమును లాక్కొని వెళ్లే వ్యక్తి ఈ జగన్మోహన్ రెడ్డి అని తెలియజేశారు, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్రలో పక్క రాష్ట్రాల కంటే వెయ్యి రూపాయలు ఎక్కువ ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత పక్క రాష్ట్రాల్లో ఇస్తున్నటువంటి వేతనాల కంటే తక్కువ ఇవ్వటాన్ని మాట ఇచ్చి మడమ చెప్పడం కాదని ప్రశ్నించారు. అంగన్వాడి టీచర్ల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు వారి దీక్షలకు ఆళ్ళగడ్డ జనసేన పార్టీ తరపున మద్దతుగా ఉంటామని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి జీతాలు సరిపోక సొంత డబ్బులు ఖర్చు పెట్టి పనిచేస్తున్నారని, రాష్ట్రవ్యాప్తంగా వాడి టీచర్లు హెల్పర్లు 1,20,000 మంది ఉన్నారని వారందరి ఉసురు జగన్మోహన్ రెడ్డి గారికి తగులుతుందని సూచించారు. 2019లో జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉండి పాదయాత్ర చేస్తూ అంగన్వాడి వర్కర్లకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలి లేని పక్షంలో జనసేన పార్టీ తరఫున ఈ ఉద్యమం తీవ్రస్థాయిలో జరుగుతుందని, రాబోవు 2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన, టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది మీ డిమాండ్లన్నీ పరిష్కరించే విధంగా కృషి చేస్తాం అని అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్లకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పెసరాయి చాంద్ భాషా, సజ్జల నాగేంద్ర, మహబూబ్ దౌల, మాబుహుస్సేన్, రామకృష్ణ, బాలయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి ని రాష్ట్ర నుండి తరిమికొట్టడానికి దళితులు సిద్ధం గా వున్నారు

**దళిత రత్న పరిసపోగు రాజేష్**

**కృష్ణా డిసెంబర్ 16సీమకిరణం** :జిల్లాపార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం లో రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి,దళిత రత్న పరిసపోగు రాజేష్ మాట్లాడుతూ ఈ వైసీపీ ప్రభుత్వంలో దళితులపై జరుగుతున్న అరాచకాలను, ధమన కాండకు జగన్ రెడ్డి నాయకత్వం వహించాడని, దళితులకు మేనమామ అంటూ గద్దెమెక్కిన జగన్మోహన్ రెడ్డి తన పరిపాలనలో దళితులపై జరుగుతున్న దమన కాండను చూడలేకపోతు న్నాడా అని ప్రశ్నించారు. అని అలాగే పేరుకే పదవులు తప్ప ఎటువంటి అధికారాలు లేని వారిగా వైసిపి ప్రభుత్వంలో దళిత మంత్రులు ఉన్నారని వారు రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న అన్యాయంపై నోరు మెదపకుండా వారి సొంత రాజకీయ ప్రయోజనం కోసం ఉండడం సిగ్గుచేటని అన్నారు.




అదేవిధంగాఈ వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి దళితులపై మరణ హోమం సృష్టిస్తుందని అందుకు నిదర్శనమే తన సొంత పార్టీ ఎమ్మెల్సీ అనంత బాబు తన కారు డ్రైవర్ సుబ్రహ్మణ్యం చంపి డోర్ డెలివరీ చేయడం, అలాగే మాస్క్ అడిగిన పాపానికి డాక్టర్ సుధాకర్ నీ పోలీసుల చేత చిత్రహింసలు పెట్టి వారి మరణానికి కారణం అయ్యాడని, అదేవిధంగా దళితుల సంక్షేమ పథకాలు నిలిపివేసి వారిని ఆర్థికంగా దెబ్బ తీశారు.దళితులపై దాడిజరుగుతున్నా నోరుమెదపనోడు దళితుల మేన మావయ్య ఎలా అవుతారని ప్రశ్నించారు. అంబెద్కర్ విదేశీ విద్యకు పేరు మార్చి 16 నెలలు జైల్లో ఉన్నటువంటి జగన్ పేరు పెట్టడం అంబెద్కర్ గారిని అవమానించినట్లేనని అదేవిధంగా రాష్ట్రంలోని దళితులందరు ఏకమై ఈ జగన్ మోహనరెడ్డి ని గద్దె దించి దళితుల పంతం –వైసీపీ అంతం అని పిలుపు నిచ్చారు. నారా లోకేష్ గారు చేపట్టిన యువగళం పాదయాత్ర విజయ వంతంగా కొనసాగుతూ ఈ పాదయాత్రలో యువనాయకుడు నారా లోకేష్ గారు జగన్ రెడ్డి ప్రభుత్వంలో దగా పడిన ప్రతి ఒక్కరిని ఓదార్చుతూ, నేను ఉన్నాను అంటూ భరోసానిస్తూ, దిగ్విజయవంతంగా సాగుతున్న పాదయాత్ర ఈ నెల 20 తారీఖున విజయనగరం జిల్లా,నెల్లిమర్ల నియోజకవర్గం, భోగాపురం మండలం, పొలిపల్లి గ్రామం లో ముగింపు సభ నిర్వహించనున్నారు. కావున ఈ ముగింపు సభకు రాష్ట్ర నలుమూలల దళిత సోదర సోదరీమణులు, ప్రజలు ,తెలుగుదేశం పార్టీ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు.

సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
జాతీయ తెలుగు దినపత్రిక
RNI APTEL / 2018/76380
ఆదివారం 17 డిసెంబర్, 2023

## రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలంటే

# చంద్రబాబు సీఎం కావాలి

: మాజీ మంత్రి పల్లె

**నల్లమడ డిసెంబర్ 16 సీమకిరణం:** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందలంటే అది కేవలం చంద్రబాబు తోనే సాధ్యమని పుట్టపర్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అన్నారు. నల్లమడ టౌన్ లో బాబు షూరిటి భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు పల్లెకు ఘన స్వాగతం పలికారు. టౌన్ లోని మెయిన్ బజార్ పోలీస్ స్టేషన్ వెనక వీధిలో ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. అర్హులందరికీ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే పథకాలు అందుతాయని అందుకుగాను అర్హులను ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసి బాబు షూరిటీ బాండ్లను వారికి అందించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు పలు సమస్యలను పల్లె దృష్టికి తీసుకురాగా వాటిని తప్పక పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అది చంద్రబాబు నాయుడు ముందుచూపు వల్లే అవుతుందని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అన్నారు. మహిళలు యువత దృష్టిలో ఉంచుకొని రూపొందించిన మినీ మేనిఫెస్టోకి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని స్వచ్ఛందంగా వారు వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారని ఈ పథకాల పట్ల మహిళలు ఎంతగానో సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థ పాలన వల్లే రాష్ట్రానికి రావలసిన కంపెనీలు ఇతర రాష్ట్రాలకి తరలి వెళ్లిపోయారని, పోలవరం పూర్తి కాలేదని, అంగన్వాడీలు రోడ్డు ఎక్కారని, ఇసుక దొరక్కుండా చేసి భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లేకుండా చేశాడని, నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి అని, ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీకు జీతాలు ఇవ్వలేని స్థితికి రాష్ట్రాన్ని తీసుకువచ్చారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ అనుబంధ సంఘాల సమావేశం

### జయప్రదం చెయ్యలి అని మాదిగల పిలుపు

### ఏసుపోగు జయరాజ్ మాదిగ పిలుపు

**కావలి డిసెంబర్ 16 సీమకిరణం :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ మందకృష్ణ మాది ఆదేశాల మేరకు శనివారం బోగోలు మండలంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎంఎస్పీ సీనియర్ నాయకులు ఏసుపోగు జయరాజ్ మాదిగ మాట్లాడుతూ ఈనెల 18 వ తేదీన సోమవారం నెల్లూరు జిల్లా కేంద్రంలో డా బీఆర్ అంబేద్కర్ భవనం నందు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ అనుబంధ సంఘాల జిల్లా స్థాయి సమీక్ష సమావేశం జరుగుతుందని ,ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కోస్తా, ఉత్తరాంధ్ర జిల్లాల ఇంచార్జ్ ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ విచ్చేయుచున్నారు కావలి నియోజకవర్గంలోని ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ,ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల పూర్తిస్థాయి జిల్లా కమిటీ ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు ., కావలి నియోజకవర్గంలో మరియు ప్రతి మండలం నుంచి ఎస్సీ వర్గీకరణ సాధనకై ఉద్యమాన్ని ముందుకు నడిపే విధంగా పనిచేయగలిగిన నాయకత్వాన్ని ప్రకటిస్తారని మీకు ఏన్ని సమస్యలు ఉన్న జాతికోసం జరిగే పోరాటంలో భాగస్వామ్యం కావాలంటే జిల్లా సమీక్ష సమావేశానికి కచ్చితంగా హాజరు కావాల్సిందిగా కోరారు. కావున అధిక సంఖ్యలో పాల్గొని సమీక్ష సమావేశాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ బోగోలు మండల ఇన్చార్జ్ ఐమూరి మహేష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ కో ఇన్చార్జ్ ఏసుపోగు నవీన్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ అన్నమయ్య జానపద కళాక్షేత్రం పీఠాధిపతి

## శ్రీ విజయ శంకర స్వాముల వారు గ్రామాల పర్యటన

**దక్కిలి డిసెంబర్ 15 సీమకిరణం :** శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం నందు నిత్యం అఖండ శివనామ సంకీర్తనలు జరిగే లాగున జానపద కళలకు భజన చెక్కభజన తాళం భజన శివ కోటి బృందాలు భరతనాట్యం కూచిపూడి డ్రప్పు నృత్యాలు అనేక కళారూపాలకు ప్రతిరోజు శివనామ సంకీర్తనలు జరిగే విధముగా దేవస్థానం సిబ్బంది పర్మినెంట్ గా ధూర్జటి కళా ప్రాంగణాన్ని నిర్మించాలని అన్నమయ్య జానపద కళాక్షేత్రం పీఠాధిపతులు శ్రీ శ్రీ విజయ శంకర స్వామి వారు కోరారు.ఈ సందర్భంగా అన్నమయ్య జానపద కళాక్షేత్రం కన్వీనర్ సంక్రాంతి వెంకటయ్య మాట్లాడుతూ ఈరోజు 16వ తేదీ ద కిలి మండల కేంద్రం దక్కిలి గ్రామం నందు వివిధ గ్రామాల నుండి జానపద ముఖ్య కళాకారులతో సమావేశం నిర్వహించడం జరిగిందని ఈ నెల 31వ తేదీ వరకు జిల్లాలోని 34 మండలాల గ్రామాలను బృందాలుగా పర్యటించి కళాకారుల తో సమావేశాలు నిర్వహించి జనవరి నెల 4 తేదీన శ్రీకాళహస్తి పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ నుండి శోభాయాత్రగా బయలుదేరి నాలుగు మాడవీధులకుండా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణము నందు అఖండ శివనామ సంకీర్తనలు నిర్వహించి ఈవో గారికి మరియు పాలకమండలి చైర్మన్ గారికి వినతి పత్రం సమర్పించ ను న్నారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు విజయ్ మూర్తి దక్కిలి వేమారెడ్డి గండు లోసయ్యగారి మహేంద్ర మహిళా అధ్యక్షురాలు పుష్ప వెంకట్రామిరెడ్డి వెంకటయ్య మహిళా కళాకారులు పాల్గొన్నారు.



## శ్రీ భక్తాంజనేయ స్వామి వారి

# 22వ వార్షిక మహోత్సవములు

**తాళ్ళపూడి డిసెంబర్ 16 సీమకిరణం :** మండలంలో ఉన్న ప్రక్కిలంక గ్రామంలో గోదావరి గట్టు పై వేంచేసియున్న శ్రీ భక్తాంజనేయ స్వామి వారి 22 వ వార్షిక మహోత్సవములు డిసెంబర్ 24 ఆదివారం నుండి డిసెంబర్ 28 అనగా గురువారం వరకు అత్యంత అత్యం త వైభవముగా జరుగు ను . కనుక ప్రజలు డిసెంబర్ 28న జరుగు మహా పూర్ణాహుతి లో పాల్గొని తీర్థ ప్రసాదాలు మరియు అన్న దాన కార్యక్రమంలో పాల్గొన్నాలని ఆలయ కమిటీ వారు తెలియ జేశారు.




# అణిచివేయాలని చూస్తే ప్రభుత్వానికి పతనము తప్పదు

### కొత్తచెరువు మండల కేంద్రంలో అంగన్వాడీలు, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి పవన్ కుమార్

**కొత్తచెరువు డిసెంబర్ 16 సీమకిరణం:** అంగన్వాడి వర్కర్లు చేపట్టిన సమ్మెను అణిచివేయాలని చూస్తే రాష్ట్ర ప్రభుత్వానికి పతనం తప్పదని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి పవన్ కుమార్ పేర్కొన్నారు.అంగన్వాడి వర్కర్స్,హెల్పర్స్ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం కొత్తచెరువు మండల కేంద్రం తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరవధిక సమ్మె 5వ రోజు కొనసాగించారు.ఈ దీక్ష శిబిరం వద్దకు చేరుకొని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి పవన్ కుమార్, కొత్తచెరువు మండల కార్యదర్శి ముత్యాలు మాట్లాడుతూ 5 రోజులు పాటు అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు విధులు నిర్వహించకపోతే రాష్ట్రవ్యాప్తంగా గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని వారితో వెట్టి చాకిరీ చేయించుకోవడం మానుకొని వారి న్యాయమైన డిమాండ్లు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలు చేస్తున్న సమ్మెను అణిచివేసేందుకు కుట్ర పడడం సమంజసం కాదన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం చెందారని అంతేకాకుండా అంగన్వాడీ వర్కర్లను హెల్పర్లను భయాందోళన గురి చేసే విధంగా ఎంపీడీవో పంచాయతీ సెక్రటరీలు ఏపీఎంలు పోలీసులు సచివాలయ సిబ్బందితో అంగన్వాడి సెంటర్ల తాళాలను పగలగొట్టి నిరంకుశంగా పాలన సాగిస్తే ప్రజాగ్రహం తప్పదని హెచ్చరించారు. మండల స్థాయి నుంచి గ్రామస్థాయి అధికారులు వారికి కేటాయించిన పనులు చేయలేక సతమతమవుతుంటే కలెక్టర్లు ఒత్తిడితో అంగన్వాడి సెంటర్లను నిర్వహించాలని ఉద్యోగులను మానసికంగా ఒత్తిడికి గురి చేసి ఇబ్బందులను సృష్టించడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మొండి



వైఖరిని విడనాడి అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యుటి ఇవ్వాలని,గత ఆరు నెలల నుండి పెండింగ్లో పెట్టిన సెంటర్ అద్దెలు,టిఏ బిల్లులు తక్షణం చెల్లించాలని,ఆయాల ప్రమోషన్లకు వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచి,రాజకీయ జోక్యాన్ని నివారించాలని,మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించి వేతనాలు,ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఫేస్ రికగ్నైజేషన్ యాప్ రద్దు చేయాలని, సర్వీసులో ఉండి చనిపోయిన అంగన్వాడీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, బీమా అమలు చేయాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించి, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వానికి మొరపెట్టుకున్న ఏ సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా చూపిస్తూ ప్రభుత్వం అమలు చేసే అన్ని సంక్షేమ పథకాలనుండి జగన్ ప్రభుత్వం దూరం పెట్టిందని, జీతాలు చెల్లించేటప్పుడు మాత్రం మీకు ప్రభుత్వానికి సంబంధం లేదంటూ వ్యవహరిస్తుందని విమర్శించారు.పిల్లలకు,బాలింతలకు నాణ్యతలేని బాలామృతం, గుడ్లు,చిక్కీలు సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవడం మానేసి,విజిట్ల పేరుతో ఫుడ్ కమిషనర్,అధికారులు అంగన్వాడీలను వేధిస్తున్నారన్నారు. ఫేస్ రికగ్నైజేషన్ యాప్ (ఎఫ్.ఆర్.ఎస్) వచ్చాక అంగన్వాడీ సెంటర్లో పిల్లల పౌష్టికాహారం పని పక్కకుపోయి బాలింతలు చుట్టూ ఇళ్లకు, హాస్పిటల్స్ చుట్టూ అంగన్వాడీలు తిరగాల్సివస్తుందన్నారు.తక్షణ అన్ని యపులను కలిపి ఒకే యాప్ చేయాలన్నారు. 2017 నుండి టీఏ బిల్లులు చెల్లించికపోతే ఎలా పనిచేయాలని ప్రశ్నించారు. ఆయాల ప్రమోషన్ల విషయంలో రాజకీయ జోక్యం పెరిగిపోయి ప్రభుత్వ నిబంధనల అమలుకోసం ప్రతి చిన్న విషయానికి కోర్టుకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలియచేశారు. పక్కనున్న రాష్ట్రాలలో కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబించిన కర్ణాటక,తెలంగాణ ప్రభుత్వాలు అధికారాలు కోల్పోవాల్సిన పరిస్థితినీ గుర్తు చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించాలని లేనిపక్షంలో రాజ్యాంగం కల్పించిన పోరాడే హక్కుద్వారా సమస్యలను పరిష్కరించుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

### జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన...

## కావలి శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థి

**కావలి డిసెంబర్ 16 సీమకిరణం :** జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన కావలి శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థి గుంటూరు జిల్లా నరసరావుపేట లో ఈనెల 12వ తేదీ నుండి జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 19 అథ్లెటిక్స్ హేమర్ త్రో విభాగంలో కావలి శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థి మీనం నవదీప్ ద్వితీయ స్థానంలో రజిత పతకాన్ని సాధించాడు .ఈ సందర్భంగా కళాశాలలో అభినందన సభని నిర్వహించి కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కూరపాటి వెంకటేశ్వర్లను మరియు నవదీప్ ను ఘనంగా అభినందించారు అలాగే పాఠశాల స్థాయి నుండి క్రీడల్లో ప్రోత్సహించిన ఫిజికల్ డైరెక్టర్ జీవన్ సార్ ను కూడా కళాశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు . అలాగే ఈనెల 26వ తేదీ నుండి 30వ తేదీ వరకు మహారాష్ట్ర చంద్రపూర్ లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం విశేషం .జాతీయ స్థాయిలో కూడా మెడల్ సాధించాలని కళాశాల యాజమాన్యం ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో కళాశాల గౌరవ సలహాదారులు నందనవనం మధుసూదన్ గారు కళాశాల కరస్పాండెంట్ శ్రీకర్ల వెంకయ్య డైరెక్టర్స్ పి వి ఎస్ ప్రసాద్ ఏం కొండయ్యగారు వి.కృష్ణంరాజు వి.మల్లికార్జున ,కళాశాల ప్రిన్సిపాల్ టి వి లుకోధర్ అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





## గుంతకల్ ఎమ్మెల్యే ను కలిసిన వైసిపి నాయకులు

**తుగ్గలి డిసెంబర్16 సీమకిరణం** అనంతపురం జిల్లా,గుంతకల్ శాసనసభ్యులు వై. వెంకట్రామిరెడ్డి ను శనివారం మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ జిట్టా నగేష్ యాదవ్,మాజీ సర్పంచ్,సీనియర్ వైసీపీ నాయకులు ఎర్రగుడి రామచంద్రారెడ్డి లు కలిసి పలు సమస్యలను వివరించారు. అనంతపురం, కర్నూలు జిల్లా సరిహ ద్దులలో పత్తికొండ నియోజవర్గంలోనే తుగ్గలి మండలం,గుంతకల్ నియోజకవర్గంలోని గుంతకల్, గుత్తి మండలా లు నియోజవర్గ సరిహద్దులో ఉండడం తో పలు సమస్యల ను వారు గుంతకల్ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి దృష్టికి తీసుకువ చ్చారు.తుగ్గలి మండలంలోని కొన్ని వ్యవసాయ భూములు గుంతకల్ నియోజకవర్గం లో మరియు గుంతకల్ నియోజకవర్గం లోని గుత్తి, గుంతకల్ మండలంలో చెందిన కొన్ని వ్యవసాయ భూములు తుగ్గలి మండలంలో మండలంలో ఉన్నాయి.ఈ పొలాల లో ఉండే పలు సమస్యలను పరిష్కరించాలని వారు ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి దృష్టికి తీసుకొచ్చి ఆ సమస్యలను పరిష్కరించాలని కోరినట్లు వారు తెలిపారు.



### మా సంకీర్ణ ప్రభుత్వం రాగానే అంగన్వాడి

## న్యాయమైన కోరికలు తప్పక తీరుస్తా:మర్రెడ్డి

**బిక్కవోలు డిసెంబర్ 16 సీమకిరణం:** బిక్కవోలు మండల రెవెన్యూ కార్యాలయం వద్ద శనివారం అంగన్వాడీ కార్యకర్తల 5వ రోజు దీక్షా శిబిరాన్ని అనపర్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు హాజరై అంగన్వాడీ కార్యకర్తల సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి సోదరీమణులకు ప్రభుత్వ ఉద్యోగుల హెూదా ఇవ్వాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, రిటైర్మెంట్ అనంతరం గ్రాడ్యుటీ చెల్లించాలని, మరణించిన పక్షంలో కుటుంబంలో మరొకరికి ఉద్యోగం ఇవ్వాలని వాళ్ళు చేస్తున్న ఈ న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. అంగన్వాడి కార్యకర్తలు ఎవరు అధైర్య పడద్దని త్వరలో తెలుగుదేశం జనసేనతో కూడిన ప్రభుత్వం ఏర్పడుతుందని ఆ ప్రభుత్వంలో తప్పక అంగన్వాడి న్యాయమైన కోర్కెలు తీర్చడం జరుగుతుందని ఆయన భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సమన్వయకర్త రావాడానాగు బిక్కవోలు మండల జనసేన పార్టీ అధ్యక్షులు ఇందల వీరబాబు బిక్కవోలు గ్రామ శాఖ ఉపాధ్యక్షులు నూతంగి శ్రీను మండల కమిటీ సభ్యులు బాలు జనసేన నాయకులు వడ్లమూరు గోవిందరాజు జన సైనికులు పాల్గొన్నారు.



## ఆరోగ్య సేవలపై టాస్క్ ఫోర్స్ పరిశీలన

**చింతకొమ్మదిన్నె డిసెంబర్ 16 సీమకిరణం** ప్రజలకు అందచేయబడుతున్న ఆరోగ్య సేవల మూల్యాంకనంలో భాగంగా ఈ రోజు మండలం పరిధిలోని రసూల్ పల్లి గ్రామసచివాలయ గ్రామాల్లో జిల్లా ప్రాజెక్ట్ నిర్వహణాధికారి అధికారి డాక్టర్ నాగ శశిభూషణ్ రెడ్డి, జిల్లా గణాంక అధికారి రమేష్ రెడ్డి, ఎన్. హెచ్. ఎమ్ జిల్లా ప్రోగ్రాం అధికారి నారాయణ, జిల్లా డిపిహెచ్ ఎన్ఓ అరుణ కుమారి , ఏం.ఐ.యెస్ రాజశేఖర్ తో కూడిన జిల్లా టాస్క్ ఫోర్స్ టీమ్ పర్యటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పునరుత్పత్తి మరియు పిల్లల ఆరోగ్యం హెల్త్ మానేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం,అనీమియా స్క్రీనింగ్, గర్భవతులు మరియు కౌమార బాలికల కార్యక్రమాల యొక్క మూల్యాంకనాన్ని మరియూ తదుపరి రిపోర్టులను సంబంధిత రాష్ట్ర విభాగానికి పంపిస్తామన్నారు, ఈ కార్యక్రమంలో చింతకొమ్మదిన్నెప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారి డాక్టర్ రాఘవేంద్ర మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.




# కావలి పట్టణంలో ఇస్కాన్ జగన్నాథ రథయాత్ర ప్రారంభం

**కావలి డిసెంబర్ 16 సీమకిరణం :**

రథయాత్ర, లేదా రథాల పండుగ, భారతీయ పవిత్ర నగరమైన జగన్నాథ పురిలో వేల సంవత్సరాల పాటు జరుపుకునే ఒక సంతోషకరమైన కార్యక్రమం మరియు ఇటీవల ప్రపంచంలోని నగరాల్లో హరే కృష్ణ భక్తులు జరుపుకుంటారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఎంపీ బీదా మస్తాన్ రావు ముఖ్య అతిథులుగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రముఖ ఆధ్యాత్మిక ఇస్కాన్ వ్యవస్థాపక ఆచార్యులు గౌర నిత్తై కృష్ణ బలరాం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ కృష్ణుడు జగన్నాథుడి లీలలు క్లుప్తంగా వివరించారు.కృష్ణునికి మరొక పేరు, జగన్నాథుడు అని తెలిపారు..ఈ పండుగ సందర్భంగా ఒక భారీ రథంపై తీసుకువెళ్లబడే పెద్ద కళ్ళు మరియు కఠినమైన లక్షణాలతో భగవంతుని పారవశ్య రూపాన్ని సూచిస్తాడు మరియు జగన్నాథ్ పూరి మధ్యలో ఉన్న పురాతన ఆలయంలో పూజించబడతాడు.అని తెలిపారు. కథ ప్రకారం, తన ప్రియమైన భక్తులు, బృందావనానికి చెందిన గోవు కన్యలు, ఆయన లేనప్పుడు ఎలా విలపిస్తున్నారనే దాని గురించి శ్రీకృష్ణుడు ఒకసారి ఒక సంభాషణను విన్నాడు. అతను విడిపోవడంలో అమితమైన ప్రేమ యొక్క ఈ కథనాలను విన్నప్పుడు, ప్రభువు యొక్క జుట్టు అతని లేకపోవడం ప్రారంభించింది. అతను వేరుగా ఉన్న అమితమైన ప్రేమ యొక్క ఈ కథనాలను విన్నప్పుడు, ప్రభువు యొక్క జుట్టు ప్రారంభమైంది అని వివరించారు.ఐదు వందల సంవత్సరాల క్రితం, లార్డ్ చైతన్య మహాప్రభు, రాధా-కృష్ణుల మిశ్రమ అవతారం, తన అనుచరులందరినీ రథయాత్రను ఎంతో ఉత్సాహంతో జరుపుకోవాలని ప్రోత్సహించాడు. అతని



జీవిత చరిత్రలు (చైతన్య చరితామృతం వంటివి) రథయాత్ర ఉత్సవానికి సంబంధించిన అనేక ఉదంతాలను జాబితాలో పొందుపరిచారని చెప్పారు. రథయాత్ర కవాతు ముగింపులో భగవాన్ జగన్నాథుడు బస చేసే గుండిచా ఆలయాన్ని స్క్రబ్ చేయడానికి చైతన్య ఎం ఆహప్రభు చేతులు మరియు మోకాళ్లపై దిగినట్లు చెబుతారు. హరే కృష్ణ ఉద్యమ స్థాపకుడైన శ్రీల ప్రభుపాదకు రథయాత్ర అంటే చాలా ఇష్టం. చిన్నతనంలో, అతను తన ఐదేళ్ల వయసులో రథయాత్రను జరుపుకోవడం ప్రారంభించారు. ఇంట్లో తయారు చేసిన చిన్న బండిని ఉపయోగించి మరియు దానిని చుట్టుముట్టే కార్యక్రమాన్ని చేపట్టారని చెప్పారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కాలంలో భక్తులు భక్తి మార్గాన్ని అవలంబించడం మర్చిపోయారని అన్నారు.భక్తి మార్గంలో



ప్రజలందరూ అవలంబించుకోవడం అలవాటు చేసుకోవాలని. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీ బీదా మస్తాన్ రావు మాట్లాడుతూ శ్రీకృష్ణుడు రథయాత్ర ఒక పవిత్ర ఉత్సవమని కఠోరమైన దీక్ష ప్రారంభించి హరే కృష్ణ హరే రామ హరే రామ రామ హరే అనే నినాదాలతో భక్తి మార్గంలో కృష్ణ భక్తులు దీక్ష చేస్తుంటారని వారి పవిత్ర ఇస్కాన్ మార్గాన్ని అందరూ అవలంబించాలని కోరారు... ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఇస్కాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## హలో రైతన్న చలో ఎమ్మిగనూరు కరపత్రాలు విడుదల

**హొళగుంద డిసెంబర్ 16 సీమకిరణం:** రైతు వ్యతిరేక విధానాలను సిపిఐ పార్టీ అనుబంధ సంస్థ అయిన ఏఐకేఎస్ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలో ఈ నెల 18 ,19 తేదీలలో నిర్వహించబడే హలో రైతన్న చలో ఎమ్మిగనూరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ సిపిఐ మండల కార్యదర్శి పెద్దహ్యట మారెప్ప స్థానిక బస్టాండ్ లో రైతులతో కలిసి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ బ్రిటిష్ వాళ్ల చేతిలో నుండి విముక్తి పొందిన నాటి నుండి ఎమ్మిగనూరు పట్టణం ఎంతో ప్రాముఖ్యత చెందిందని అలాంటి ఎమ్మిగనూరు పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏఐకేఎస్ ఆధ్వర్యంలో జరగబోయే రైతు సమస్యలపై పోరాటం చేసేందుకై నిర్వహించబడే మహాసభలను రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే జగన్ వస్తే రైతులకు మరియు అన్ని సామాజిక వర్గాలకు మేలు జరుగుతోందన్న నమ్మకంతో ప్రజలు జగన్ను గెలిపించి ఆయనకు అధికారం కట్టబెట్టారని అయితే అటు కేంద్రం ఇటు రాష్ట్రంలో బిజెపి వైకాపా ప్రభుత్వాలు కార్పొరేట్లకు కొమ్ముకాస్తూ తీసుకుంటున్న రైతు వ్యతిరేక విధానాలపై ప్రతి ఒక్కరూ చైతన్యవంతులై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు, మౌలా సాబ్, మల్లయ్య ,గురు ,పంప, వాసప్ప, గురునాథ్, బద్రి, మంజు, పరుశురాం, చంద్ర, ఈరన్న, గాదిలింగ, సుధాకర్ ,తదితర రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.



## 14వ వార్డ్ లో వై ఏపీ నీడ్స్
# జగన్ కార్యక్రమం

**ధర్మవరం డిసెంబర్ 16 సీమకిరణం :** ధర్మవరంలో 14వ వార్డు జగజ్జీవన్ రాం నగర్లో సచివాలయం శనివారం నాడు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి భాగంగా మాజీ వైస్ చైర్మన్, జెసిఎస్ పట్టణ కన్వీనర్ మాసపల్లి




సాయికుమార్ మాట్లాడుతూ.. మన రాష్ట్రంలో సాధించిన పురోభివృద్ధిని అందరికీ క్షుణ్ణంగా తెలియజెప్పేలా అలాగే గత తెలుగుదేశం ప్రభుత్వానికి – వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసాన్ని చాటి చెప్పేందుకు గౌరవ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమానికి రూపకల్పన చేశారని తెలిపారు. జగనన్న పాలనలో జరిగిన మంచిని ప్రజలకు చెప్పేందుకు.. 2019లో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన విషయాన్ని మేనిఫెస్టో చూపిస్తూ వివరించి, మళ్లీ జగనన్నని సీఎంగా చేసుకోవాలని చెప్పే అద్భుతమైన కార్యక్రమమే వై ఏపీ నీడ్స్ జగన్ పేర్కొన్నారు. 2019లో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ఒక భగవద్గీత లాగా ఒక కురాన్ లాగా ఒక బైబిల్ లాగా భావించి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత మన జగన్ మోహన్ రెడ్డి అదేవిధంగా దేశంలో ఎక్కడ లేని విధంగా సచివాలయం వ్యవస్థ, వాలంటీర్ ద్వారా నేరుగా లబ్ధిదారులు ఖాతాలోకి జమ చేయడం జరుగుతుంది. అదే విధంగా ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఏ విధంగా అభివృద్ధి చేశారు ప్రజలకు వివరించడం జరిగింది. అనంతరం వైఎస్ఆర్సిపి జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కాచర్ల లక్ష్మి, జి సి ఎస్ పట్టణ కన్వీనర్, మాజీ వైస్ చైర్మన్ మాసపల్లి సాయికుమార్, వార్డు కౌన్సిలర్ గజ్జలశివ, చాంద్ భాష, నీలూరి ప్రకాష్, 13వార్డ్ ఇంచార్జ్ సుభాన్, సచివాలయ కన్వీనర్లు గృహసారథులు వాలంటీర్స్, వార్డ్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డునే కబ్జా చేసేశారా...!

**గుడ్ మార్నింగ్' కార్యక్రమంలో ప్రజల ఫిర్యాదుతో ఆశ్చర్యపోయిన ఎంపీ భరత్**

**రాజమహేంద్రవరం /డిసెంబరు 16. సీమకిరణం :** నలుగురూ నడిచే రోడ్డు..ఎలా ఆక్రమించారో చూడండి సారూ..?చాలా ఇబ్బందిగా ఉంటోంది. న్యాయం వేయండి అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ చీఫ్ రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ వద్ద పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం 'గుడ్ మార్నింగ్' కార్యక్రమంలో భాగంగా స్థానిక 44వ వార్డులో రాజా థియేటర్ సమీపంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద నుండి ఎంపీ భరత్ కాలినడకన పర్యటించారు. రావిచెట్టు వీధి, పీ అండ్ టీ కాలనీ తదితర ప్రాంతాలలో పర్యటిస్తూ ప్రజల సమస్యలు, ఆయా ప్రాంత సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాజా థియేటర్ సమీపంలో ఒక రోడ్డును కబ్జా చేయడాన్ని ఆ ప్రాంత వాసులు ఎంపీ భరత్ దృష్టికి తీసుకొచ్చారు. రోడ్డును ఆక్రమించడం ఏమిటని ఒకింత ఎంపీ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. వెంటనే ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో పాల్గొన్న సచివాలయ టౌన్ ప్లానింగ్ సెక్రటరీని వివరాలు అడిగారు. రోడ్డు కబ్జా కారణంగా డ్రెయినేజీ మూసుకుపోయి మురుగు నీరు ముందుకు వెళ్లడం లేదని పలువురు ఎంపీకి వివరించారు. వెంటనే ఆర్ఎంసీ అధికారులకు ఫోన్ చేసి..ఈ సమస్యపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి నివేదిక ఇమ్మన్నారు. ముప్పై సంవత్సరాలుగా ఈ సమస్యతో చాలా ఇబ్బందులు పడుతున్నామని, ఆక్రమణల కారణంగా రోడ్డు మూసుకుపోయి, కాలువలు పూడుకుపోయి నానా అవస్థలు పడుతున్నామని ఎంపీ వద్ద వాపోయారు. సమస్య పరిశీలించి తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పలువురు వృద్ధులతో మాట్లాడారు. పెన్షన్ అందుతోందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. వచ్చే జనవరి నుంచి పెన్షన్ మరో రూ.250లు పెరుగుతోందని, రూ.3 వేలు ఇవ్వబోతున్నట్టు ఎంపీ భరత్ వారికి తెలిపారు. అలాగే చిన్నచిన్న హోటళ్ళు, చిరు వ్యాపారాలు చేసే వారితో ఎంపీ ముచ్చటించారు. ఒక హోటల్ లో పెసరట్లు వేసి..వెంట వచ్చిన పార్టీ నేతలకు వేడి వేడిగా తినమని పళ్ళాల్లో పెట్టి ఇచ్చారు. హోటల్ నిర్వాహకులతో మాట్లాడుతూ కుటుంబ పరిస్థితులు, వారి ఆర్థిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వ్యాపారం అభివృద్ధి చేసుకుందామను కుంటే బ్యాంకు లోన్ ఇప్పిస్తానని చెప్పారు. ప్రభుత్వ పరంగా ఎటువంటి సహకారం కావాలన్నా చేస్తానని భరోసా ఇచ్చారు. చెట్ల కొమ్మలు విద్యుత్ స్తంభాలపై పడిపోతున్నాయని పలువురు ఎంపీ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే ఎలక్ట్రిక్ సిబ్బందికి సమస్య పరిష్కరించమని ఎంపీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ భరత్ వెంట వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర మహిళా అధ్యక్షురాలు మార్తి లక్ష్మి, నక్కా శ్రీనగేష్, ఆ వార్డు పార్టీ నేతలు బొరాడ కృష్ణ మాధవి, కొమ్ము జగ్గిరు, పవన్ నాయుడు, క్లస్టర్ ప్రెసిడెంట్ మజ్జి అప్పారావు, ఎంహెచ్ఓ వినూత్న, ఏఈ పిల్లి ప్రసాద్, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## గూడవల్లి నరసయ్య ఇంటిపై దాడిని ఖండించిన గన్నవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ యార్లగడ్డ

**కృష్ణా డిసెంబర్ 16 సీమకిరణం :** గన్నవరం నియోజకవర్గ విజయవాడ రూరల్ మండలంలోని ప్రసాదంపాడు గ్రామంలో నివాసం ఉంటున్న టిడిపి వాణిజ్య విభాగ నాయకుడు గూడవల్లి నరసయ్య ఇంటిపై గుర్తుతెలియని వ్యక్తులు తెల్లవారుజామున మూడు మూడున్నర ప్రాంతంలో కింద పార్కింగ్లో పార్క్ చేసిన మూడు వాహనాలపై దాడి చేసి నరసయ్య ఇంటి పైకి రాళ్లు రువ్వడం జరిగింది విషయం తెలుసుకున్న గన్నవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ యార్లగడ్డ వెంకట్రావు ఘటన స్థలానికి చేరుకొని దాడి జరిగిన తీరును సీసీ ఫుటేజ్ ద్వారా పర్యవేక్షించారు ఈ సందర్భంగా వెంకటరావు మాట్లాడుతూ కారు అద్దాలు పగలకొట్టి నంతమాత్రణ తెలుగుదేశం పార్టీ నాయకుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరు.గతం లో రూరల్ మండల నాయకుడు కోనేరు సందీప్ కారు అద్దం పగలకొట్టినంత మాత్రాన




వారేమి తెలుగుదేశం పార్టీ కి పనిచేయటం మానలేదు.అట్లాగే నరసయ్య రెట్టింపు ఉత్సాహం తో పనిచేస్తారని నేను నమ్ముతున్నాను.కష్టపడి సంపాదించుకున్న మూడు కార్ల అద్దాలను పగలగొట్టినంతమాత్రణ ఏమి కాదు.పోలీసులు త్వరగా నిందుతులను పట్టుకుంటే మంచిది..గతం లో నేను జగన్మోహన్ రెడ్డి దగ్గర పనిచేసాను నేను వాళ్లకు అన్నం పెడితే వాళ్లకు నాకు సున్నం పెట్టారు అది రాజకీయ లో ప్రాసెస్ పాత్ర అనుకున్నాలా%c%ఆర్డర్ ని కాపాడకపోతే జగన్మోహన్ రెడ్డి కి బ్యాడ్ నేమ్ వస్తుంది.ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ భూముల్లో నివాసం ఉంటున్న వారికి పట్టాలు పంపిణీ

**బిక్కవోలు డిసెంబర్ 16 సీమకిరణం:** బిక్కవోలు మండలం బలబద్రపురం గ్రామంలో గత 30 సంవత్సరాలుగా జిల్లా పరిషత్ భూముల్లో ఇల్లు నిర్మించుకుని నివాసం ఉంటున్న 49 లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఈ సందర్భంగా శాసనసభ్యులు వారు మాట్లాడుతూ బలబద్రపురం గ్రామంలో జిల్లా పరిషత్ కు చెందిన భూమిలో గత 30 సంవత్సరముల నుండి ఇల్లు నిర్మాణం చేసుకొని నివాసం ఉంటున్న 49 మంది లబ్ధిదారులు భూ పట్టాలు ఇప్పించమని నా దృష్టికి తీసుకువచ్చిన వెంటనే ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి వారికి పట్టాలు మంజూరు చేయించడం జరిగినదని ఆయన తెలియజేశారు. అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ ఎంతోమంది ప్రజాప్రతినిధులు మాకు పట్టాలు ఇప్పిస్తామని చెప్పి ఎవరు చేయలేని పనిని శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి చేసి చూపించి మాకు న్యాయం చేశారని వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## సంఘాల అయ్యపు రెడ్డి(రెడ్ క్రాస్)చే...
# నగదు వితరణ

**జోగులాంబ గద్వాల /మనవపాడు డిసెంబర్ 16సీమకిరణం** మండలానికి చెందిన భాషా మరియు జిలేఖ దంపతులకు జన్మించిన రజియా అను విద్యార్థిని గద్వాల పట్టణంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో ఇంటర్ బైపీసీ చదివి 989/1000 మార్కులు సాధించి గద్వాల జిల్లా టాపర్ గా నిలిచింది. ఈ అమ్మాయి 2023 -2024 సంవత్సరంలో హైదరాబాద్ లోని ఉస్మానియా మెడికల్ కళాశాల నందు మెడికల్ సీట్(అనస్థీషియా)ను సంపాదించడం జరిగింది.వీరి తండ్రి గారైన భాష గారు ఆటో డ్రైవర్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు.. చాలా పేద కుటుంబం.ఆర్థిక ఇబ్బందులు మరియు వారి అవసరాల నిమిత్తము గౌరవ జిల్లా కలెక్టర్ శ్రీమతి వల్లూరు క్రాంతి,ఐఏఎస్ గారి సలహా మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జోగులాంబ గద్వాల జిల్లా కార్యదర్శి మరియు పోషకులు శ్రీ సంగాల అయ్యాపు రెడ్డి గారి ద్వారా 30 వేల నగదును గౌరవ కలెక్టర్ గారి సమక్షంలో అందజేయడం జరిగింది. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మెడిసిన్ సంపాదించిన మీరు సమాజానికి సేవ చేయవలసిందిగా, మీరు భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలని, సమాజానికి సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ జి రమేష్ రెడ్ క్రాస్ పోషక సభ్యులు శాంతినగర్ వడ్డేపల్లి రెడ్ క్రాస్ కార్యదర్శి వరదా రవికుమార్, విద్యార్థిని తండ్రి గారు భాష పాల్గొనడం జరిగింది. రెడ్ క్రాస్ సొసైటీ వారి సేవ కార్యక్రమాల యడల జిల్లా కలెక్టర్ తన సంతృప్తిని వ్యక్తం చేస్తూ... రెడ్ క్రాస్ సొసైటీకి శాశ్వత భవననానికై భూమిని,తాత్కాలిక భవనము మరియు సొసైటీ కి సంబంధించిన ఎన్నికలను పూర్తి చేయుటకు తన వంతు సహకారం అందిస్తానని ఈ సందర్భంగా చెప్పడం జరిగింది.



## అంగన్వాడి టీచర్లకు మద్దతు పలికిన తూర్పుగోదావరి
## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి అరిగెల అరుణ కుమారి

**కొవ్వూరు/చాగల్లు డిసెంబర్ 16సీమకిరణం :** తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం లో ఉన్న చాగల్లు మండలంలోని తహశీల్దార్ ఆఫీస్ వద్ద అంగన్వాడి వర్కర్స్ చేస్తున్న నిరాశన కార్యక్రమానికి మద్దతు తెలిపిన తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి అరిగెల అరుణ కుమారి నిరంతరం గ్రామాల్లో సేవలందిస్తూ అంగన్వాడి కేంద్రంలో పిల్లలని తల్లిలా ఆదరిస్తూ గ్రామాలలో సేవలు అందిస్తున్న అంగన్వాడి వర్కర్స్ యొక్క న్యాయమైన కోరికలను తీర్చి వారికి జీతాలు పెంచాలని అంగన్వాడి కేంద్రాల తాళాలు పగలగొట్టి వాలంటరీ లతో తెరిపించి ప్రభుత్వం యొక్క దుర్మార్గమైన చర్యలకు పాల్పడుతున్నారని అరుణ కుమారి నిరాసనను తెలిపారు. ఈ కార్యక్రమంలో చాగల్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోనికె రాంబాబు బీసీ సెల్ నాయకులు సత్యనారాయణ మరియు కొవ్వూరు మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ జొన్నకోటి రవి , శ్రీనివాస్ తదితదులు పాల్గొన్నారు.



## చట్టసభల్లో చేనేతల యొక్క ఉనికిని చాటే ఎందుకే
# ఈ రౌండ్ టేబుల్ సమావేశం

**చేనేత సంఘం అధ్యక్షుడు గిర్రాజు రవి**

**ధర్మవరం డిసెంబర్ 16 సీమకిరణం :** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం చట్టసభల్లో చేనేతల యొక్క ఉనికిని చాటే ఎందుకే రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని ధర్మవరం పట్టు చీరల తయారీ సంఘం అధ్యక్షులు గిర్రాజు రవి, గౌరవాధ్యక్షులు పోలా వెంకటనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని సెమీ నారాయణ స్వామి దేవాలయంలో విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలోని వాసవి గుడి ఎదురుగా గల అర్జున్ ఫ్యాబ్రిక్స్ రిటైల్ వ్యాపార సంస్థలు కదిరి మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ దంపతులచే ప్రారంభిస్తున్నట్లు వారు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు పట్టణంలోని ప్రణవ్ ఫంక్షన్ హాల్లో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి జాతీయ చేనేత అధ్యక్షులు అనంత ప్రసాద్, కర్నూలు ఎంపీ. సంజీవ్ కుమార్, మాజీ ఆప్కో చైర్మన్ చిరంజీవి, మాజీ ఎంపీలు, కార్పొరేషన్ చైర్మన్లు,వివిధ జిల్లాల నుండి సంఘము యొక్క అధ్యక్ష, కార్యదర్శులు, చేనేత కుల సంఘాల నాయకులు, అత్యధిక అత్యధిక సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో చేనేత పరిశ్రమలు కాపాడుకునేందుకు పాటించాల్సిన విధి విధానాలు, రాజకీయ లో ప్రాధాన్యత ఇస్తూ ఎమ్మెల్యేగా అవకాశాలు కల్పించుట, చేనేత వ్యాపారస్తులపై దాడులు మున్ముందు లేకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, విధి విధానాలు, గూర్చి చర్చించి ఒక తీర్మానమును చేయబడుతుందని తెలిపారు. స్వాతంత్రం వచ్చి సంవత్సరాలు గడిచిన కూడా వివిధ ప్రభుత్వాలు పరిపాలనలో చేనేత ఉనికిని మరిచిపోవడం దారుణమన్నారు. చేనేత పరిశ్రమలు కాపాడుకునేందుకు భవిష్యత్తు ప్రణాళికతో పాటు, వీలైతే ఒంటరి పోరాటాలు కూడా చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో రాజకీయ ప్రాధాన్యత గుర్తింపు ఇవ్వాలని వారు తెలిపారు. చేనేతల ఉనికిని చాటేందుకు తాము ఎప్పుడూ కూడా వెనకడుగు వేయమని వారు స్పష్టం చేశారు. కావున ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి చేనేత కార్మిక సంఘం నాయకులు, వ్యాపారస్తులు, చేనేతలు వందల సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గద్దం పార్థసారథి, గిర్రాజు నగేష్, కార్యదర్శి హేమంత్ కుమార్, సుందరేసన్ తదితరులు పాల్గొన్నారు.



## సాగులో ఉన్నటువంటి రైతులకు న్యాయం చేయండి

**మాజీ ఎమ్మెల్యే వర్గీయులు**

**ధర్మవరం డిసెంబర్ 16 సీమకిరణం** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ఆదేశాల మేరకు మండల పరిధిలోని రేగాటిపల్లి గ్రామ పంచాయతీకి సంబంధించి నటువంటి వందల ఎకరముల భూములు అన్యాయంగా గత 20 సంవత్సరాల నుండి సాగు లో ఉన్నటువంటి రైతుల కు కాకుండా ఇతర వ్యక్తులకు ఇవ్వడం దారుణమని తెలుపుతూ, ఏళ్ల తరబడి ఉంటున్నటువంటి రైతులకు మాత్రమే న్యాయం చేయాలని కోరుతూ రేగాటిపల్లి కి చెందిన చిలకం సూర్యనారాయణ రెడ్డి,శేఖర్, బిజెపి పట్టణ అధ్యక్షులు డిష్ రాజు,రూరల్ అధ్యక్షుడు అరవింద రెడ్డి, ప్రధాన కార్యదర్శి దుస్సా కృష్ణ నారాయణస్వామి యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వర్గీయులు శనివారం నాడు డిప్యూటీ తాసిల్దార్ ఈశ్వరయ్య కు వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ పంచాయతీకి సంబంధించిన వందల ఎకరాల భూములు ఏళ్ల తరబడి సాగులో ఉన్న రైతులకు మాత్రమే అది వర్తిస్తుందని, అట్లు కాకుండా ఇతరులకు ఇవ్వడం సరైన పద్ధతి కాదని వారు తెలిపారు. అన్ని వర్గాల వారికి ఆ భూముల యొక్క పట్టాలు పంపిణీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఆ పంచాయతీ పరిధిలో ఉన్న నిరుపేదలకు భూములు లేని వారికి పంపిణీ చేయాలని తెలిపారు. కేవలం ఒక వర్గమునకు చెందిన వారికి మాత్రమే పంపిణీ చేయడం దారుణమని తెలిపారు. కావున మరోసారి భూ పంపిణీ విషయంలో విచారణ జరిపి అన్ని వర్గాల వారికి న్యాయం చేయవలసినదిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సయ్యద్ బాబయ్య, నబి రసూల్, సరితాళ దస్తగిరి, చింతా జగదీష్, లక్ష్మీనారాయణ, అశ్వత్త నారాయణ, నాగరాజు, ఆదెప్ప, హరి, సూర్యనారాయణ, రామకృష్ణ, శ్రీనివాసులు, నారాయణస్వామి, సూరి, రాము, రవి తదితరులు పాల్గొన్నారు.



# అంగన్ వాడీలు జగన్ బాధితులు: కాలవ

**రాయదుర్గం డిసెంబర్ 16 సీమకిరణం** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీ టీచర్లు, అయాలపై కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నాడని మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా అయిదు రోజులుగా డిమాండ్ల సాధన కోసం అంగన్ వాడీలు చేస్తున్న పోరాటానికి శనివారం ఉదయం ఆయన కనేకల్లులో సంఘీభావం ప్రకటించారు. అక్కడ వారి దీక్ష శిబిరానికి ఆ పార్టీ నాయకులతో వెళ్లారు. వారి పోరాటానికి ఆది నుంచి తెలుగుదేశం పార్టీ పూర్తి మద్దతు ప్రకటించిందన్నారు. రానున్న తెలుగుదేశం ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను తీరుస్తుందని భరోసా ఇచ్చారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడుతో పాటు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు కూడా స్పష్టమైన హామీ ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. 2019లో ప్రతిపక్ష నాయకుడి హోదాలో జగన్మోహన్ రెడ్డి పక్క రాష్ట్రాల కంటే ఏపీలో అంగన్వాడీలకు మెరుగైన జీతాలు ఇస్తానని నమ్మబలికాడన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఇచ్చిన వేతనాలనే ప్రస్తుతం వైసిపి ప్రభుత్వం ఇస్తోందన్నారు. నాలుగున్నరేళ్లు గడుస్తున్నా, అంగన్వాడి మినీ సెంటర్లను ,మెయిన్ సెంటర్లుగా మార్చడానికి ఎందుకు శ్రద్ధ చూపలేదని కాలవ సూటిగా ప్రశ్నించారు. వారు అడుగుతున్న డిమాండ్లు సహేతుకమైనవి, న్యాయబద్ధమైనవి అని ఆయన అభిప్రాయపడ్డారు. వారు నిరసన తెలుపుతుంటే వైసిపి ప్రభుత్వం దుర్మార్గంగా సెంటర్ల తాళాలు పగలగొడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 5రోజుల పాటు అంగన్వాడిలు న్యాయబద్ధంగా పోరాటం చేస్తుంటే జగన్ రెడ్డికి కనీసం చీమ కుట్టినట్లుగా లేకపోవడం బాధ్యతా రాహిత్యమన్నారు. అంగన్వాడిల సమస్యల్ని తీర్చడానికి చేతకాని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అమానవీయంగా సెంటర్లను స్వాధీనం చేసుకోవడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. జగన్మోహన్ రెడ్డి దుష్టపాలనకు చరమ గీతం పాడటానికి అందరూ సిద్ధం కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మరో మూడు నెలల్లో తెలుగుదేశం ప్రభుత్వం వస్తుందని, అంగన్వాడిల సమస్యల్ని సానుకూలంగా పరిష్కారం చేయడానికి కృషి చేస్తామని కాలవ శ్రీనివాసులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లాలెప్ప, క్లస్టర్ ఇంఛార్జి ఉప్పర ఆనంద రాజు,యూనిట్ ఇంఛార్జి చాంద్ తదితరులు పాల్గొన్నారు.



